మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



31.03.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 347 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar


## హైదరాబాద్ వరుస పరాజయాలు

డుప్లెసి మెరుపు హాఫ్ సెంచరీ... ఏడు వికెట్లతో ఢిల్లీ ఘన విజయం




07

# జల సంరక్షణకు కదలండి..

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు



**న్యూఢిల్లీ జనతా న్యూస్ :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ జల సంరక్షణకు నడుంబిగించాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. గత ఎనిమిదేళ్లలో ప్రభుత్వం సహా పలు స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన కార్యక్రమాల ద్వారా 11 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని పొదుపు చేసినట్టు తెలిపారు. ఈ మేరకు ప్రతి నెలా చివరి ఆదివారం 'మన్‌కీ బాత్' శీర్షికన దేశ ప్రజలను

మిగతా 2 లో



# ధనవంతులు తినే బియ్యం పేదలకు..

## పేదవాడి ఇంట్లో ఇక ప్రతిరోజూ పండుగే

కేసీఆర్ను ఉరితీసినా పాపం పోదు

కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు మింగిండు

ప్రాజెక్టు మూడేండ్లలో కూలిపోవడం ప్రపంచంలో ఏకైక వింత

ఆయనకు ఓట్లు, సీట్ల మీదే ధ్యాస..

అధికారంలో ఎవరున్నా సన్నబియ్యం పథకం రద్దు కాదు

దొడ్డు బియ్యం విషయంలో మిల్లర్లు, దళారులు కుమ్మక్కై దోపిడీ

హుజూర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

సన్నబియ్యం పథకం ప్రారంభం



కాళేశ్వరం పేరుతో మాజీ సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్లు మింగాడని, ఆ ప్రాజెక్టు కూలడానికి కారణమైన ఆయన్ను ఉరేసినా పాపం పోదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కు ఓట్ల మీద ధ్యాస తప్ప.. పేదలకు సన్నబియ్యం పంపిణీ, వ్యవసాయానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్టుల నిర్మాణాల పూర్తిపై ధ్యాసే లేదని విమ ర్శించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.

02

## 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



### పేదల ఆహారభద్రతకు ప్రభుత్వం పెద్దపీట

85 శాతం పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందజేత

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల త్యాగం వేల కట్ట లేనిది

హుజూర్ నగర్ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




03

# ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్‌కు విజయం తథ్యం

## రాష్ట్రంలో పాలన కుంటుపడుతది

ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు

పంచాంగ పఠనంలో రాజేశ్వర సిద్ధాంతి

తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు

విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో తెలంగాణలో పాలన కుంటుపడుతుందని, ప్రభుత్వ పథకాలు అంతంతమాత్రంగానే అమలవుతాయని, తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని పంచాంగకర్త రాజశ్వేర సిద్ధాంతి ఉద్ఘాటించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహించారు.




02

## గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్స్ రిలీజ్

టాప్-10లో ఆరుగురు మహిళలే

అత్యధిక మార్కులు 550..అత్యల్పం 270

త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్



02

## హెచ్సీయూలో మరోసారి ఉద్రిక్తత

భారీగా పోలీసుల మోహరింపు

పలువురు విద్యార్థుల అరెస్ట్

పోలీసులు లాఠీచార్జ్ చేశారని స్టూడెంట్స్ ఆరోపణ



# 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

నలుగురిని ఫైనల్ చేసిన అధిష్టానం

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు సమాచారం!

ఆయనతో సీఎం ప్రత్యేకభేటీ

> రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు టైం ఫిక్స్ అయ్యింది. వచ్చే నెల 3వ తేదీన కేబినెట్ విస్తరణ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్లు సీఎం రేవంత్ అధికారికంగా సమాచారం ఇచ్చినట్లుగా తెలిసింది.

**హైదరాబాద్, జనతా న్యూస్:** ఆదివారం రాజీభవన్లో గవర్నర్ జిష్టదేవవర్మతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆయనకు ఉగాది శుభా కాంక్షలు తెలిపారు. సీఎం వెంట మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా పలు

మిగతా 2 లో

# బీజేపీ వల్లే పింక్ వైరస్ వదిలింది



## అధికారంలో ఉన్నవారికి అమ్ముడుపోయే పార్టీ ఎంఐఎం

మజ్లిస్కు రాష్ట్రమంతటా పోటీ చేసే దమ్ములేదు

రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీని స్వాగతిస్తున్నాం.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, జనతా న్యూస్:** బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో 'పింక్ వైరస్' సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయా రని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. బీజేపీ చేసిన పోరాటాల వల్ల పింక్ వైరస్ పీడ విరగడైందని తెలిపారు. ఆదివారం బండి. తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ రూపంలో మరో వైరస్ సోకిందని వ్యాఖ్యానించారు. పోరాటాలనే వ్యాక్సిన్గా కాంగ్రెస్ అవినీ తిపై యుద్ధం చేయబోతున్నట్టు సంచలన

మిగతా 2 లో

# రోడ్ నెట్‌వర్క్‌లో తెలంగాణ భేష్!

03

రాష్ట్రంలో ప్రతి 100 చ.కి.మీ.లకు 99.29 కిలోమీటర్ల డెన్సిటీ

ఎన్‌హెచ్‌ల సగటు 4.41 శాతమే



# జల సంరక్షణకు కదలండి

మొదటి పేజీ తరువాయి



ఉద్దేశించి రేడియోలో చేసే ప్రసంగంలో ప్రధాని పేర్కొన్నారు. పండుగలు భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తాయని మోదీ అన్నారు. "ఈ ఆదివారం ఏపీ, తెలంగాణ, కర్ణాటక ప్రజలు ఉగాదిని జరుపుకొంటున్నారు. మహారాష్ట్రలో గుడిపడ్వా పేరుతో పర్వదినాన్ని నిర్వహించుకుంటున్నారు. ఇవన్నీ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. రాబోయే రోజుల్లో అసోం, పశ్చిమ బెంగాల్, కశ్మీర్‌లలో వేర్వేరు పండుగలు జరగనున్నాయి. అయినప్పటికీ భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తిని కొనసాగించాలి" అని ప్రజలను కోరారు. త్వరలోనే వేసవి సెలవులు రానున్నాయని, విద్యార్థులు తమలోని నైపుణ్యాలకు మెరుగు పెట్టేందుకు ఈ సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని సూచించారు. సెలవు దినాల్లో విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించేవారు 'మైహాలీడేస్' హ్యాష్ ట్యాగ్‌ను వినియోగించాలని సూచించారు. కాగా, వస్త్ర వ్యర్థాలతో ప్రపంచం పెను సవాలు ఎదుర్కొంటోందని మోదీ చెప్పారు. ఇదొక చిత్రమైన సమస్య అని.. కానీ, ప్రపంచ దేశాలన్నీ ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయన్నారు. వస్త్ర వ్యర్థాల సమస్యను ఎదుర్కొంటున్న దేశాల్లో భారత్ మూడోస్థానంలో ఉందని తెలిపారు. పాత దుస్తుల రీసైక్లింగ్‌కు స్టార్టప్‌లు రావడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు.

### ఆదిలాబాద్ మహిళలకు మోదీ అభినందనలు

వివిధ రకాల పువ్వుల గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. అయితే.. విప్పపూల గురించి పెద్దగా ప్రాచుర్యం లేదన్నారు. కానీ, ఈ ఇప్పపూలు గిరిజనుల సంస్కృతిని ప్రతిబింబిస్తాయని చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా, తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన గిరిజనులు ఇప్ప పూలతో సరికొత్త ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకున్నారని మోదీ ప్రస్తావించారు. "తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో ఇద్దరు సోదరీమణులు ఇప్ప పువ్వులతో కొత్త ప్రయోగం చేస్తున్నారు. వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేస్తున్నారు. వాటిని ప్రజలు ఎంతో ఇష్టపడుతున్నారు" అని తెలుపుతు ప్రధాని వారిని అభినందించారు.

# బీజేపీ వల్లే పింక్ వైరస్ వదిలింది

మొదటి పేజీ తరువాయి

ప్రకటన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారం భిస్తున్న సన్నబియ్యం పంపిణీని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. సన్నబియ్యం ఒక్కో కిలోకు రూ.40లు మోదీ సర్కారే చెల్లి స్తోందని, రాష్ట్ర ప్రభుత్వంపై భారం రూ.10 మాత్రమేనని వివరించారు. వెంటనే రేషన్ షాపులతోపాటు అంతటా ప్రధాని ఫొటోలు కూడా పెట్టాలని డిమాండ్ చేశారు.

### వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం తథ్యం

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఎమ్మె ల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ను గెలిపించేం దుకు సిద్ధమయ్యాయని హాట్ కామెంట్స్ చేశారు. త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం తథ్యమని పేర్కొన్నా రు. మజిస్కు తెలంగాణ అంతటా పోటీ చేసే దమ్ము లేదని ఎద్దేవా చేశారు. పవర్లో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి అమ్ముడుపోయే పార్టీ మజ్లిస్ అని విమర్శించారు. ఒవైసీ కుటుంబ వ్యాపారాల ను కాపాడు కునేందుకు ఏ పార్టీకైనా కొమ్ముకాసే తత్వం మజ్లిస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్స్ రిలీజ్

### టాప్-10లో ఆరుగురు మహిళలే

### అత్యధిక మార్కులు 550..అత్యల్పం 270

### త్వరలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, మార్చి 30 :** టీజీపీఎస్సీ ఆదివారం గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్స్ ను రిలీజ్ చేసింది. ఇందులో టాప్-10లో ఆరుగురు మహిళలే ఉం డడం గమ నార్హం. మొత్తం 12,622 మంది అభ్యర్థులకు సం బంధించిన మార్కులను టీజీపీ ఎస్సీ వెబ్ సైట్లో అందుబాటులో ఉంచింది. 900 మార్కులకుగాను అత్యధికంగా మార్కులు 550 తక్కువగా 270 మార్కులు వచ్చాయి. జనరల్ ర్యాంకింగ్స్ వివరాలను ఏప్రిల్ 28 వరకు వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. త్వరలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని, తేదీలను వెల్లడిస్తామని అధికారులు పేర్కొ న్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, జనరల్ ర్యాంకింగ్స్ లో టాప్-10లో ఏడుగురు ఓసీలు ఉండగా, ఇద్దరు బీసీ బీ కేటగిరి వారు, ఒకరు బీసీ సీ వారు ఉన్నారు. టాప్-10 మార్కులు వచ్చిన వారిలో నలుగురు మాత్రమే పురుషులు ఉండగా, మిగిలిన ఆరుగురు మహిళలే కావడం గమనార్హం.

# హెచ్‌సీయూలో మరోసారి ఉద్రిక్తత

### భారీగా పోలీసుల మోహరింపు.. పలువురు విద్యార్థుల అరెస్ట్

### పోలీసులు లాఠీచార్జ్ చేశారని స్టూడెంట్స్ ఆరోపణ



**హైదరాబాద్, మార్చి 30 :** మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కంచ గచ్చిబౌలి భూముల వేలాన్ని ఆపాలం టూ హెచ్‌సీయూ విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన బాటపట్టారు. అసెంబ్లీ వేదికగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి గుంట నక్కలు చేరాయంటూ.. వ్యాఖ్యానించారు. సీఎం వ్యాఖ్యలపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రాత్రి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనానికి యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగి పలువు రు విద్యార్థులు గాయపడ్డారు. ఆదివారం ఉదయం విద్యార్థులు మరోసారి నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని పలువురిని అరెస్ట్ చేసి పీఎస్ కు తర లించారు. కాగా, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని విద్యార్థులు ఆరోపించారు.

# ధనవంతులు తినే బియ్యం పేదలకు..

### కేసీఆర్ను ఉరితీసినా పాపం పోదు

### కాళేశ్వరం పేరుతో

### రూ.లక్ష కోట్లు మింగిండు

### ప్రాజెక్టు మూడేండ్లలో కూలిపోవడం

### ప్రపంచంలో ఏకైక వింత

### ఆయనకు ఓట్లు, సీట్ల మీదే ధ్యాస..

### మీ కష్టం తీర్చే ఆలోచన చేయడు

### అధికారంలో ఎవరున్నా

### సన్నబియ్యం పథకం రద్దు కాదు

### దొడ్డు బియ్యం విషయంలో మిల్లర్లు,

### దళారులు కుమ్మక్కై దోపిడీ

### హుజూర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

### సన్నబియ్యం పథకం ప్రారంభం



**నల్లగొండ :** కాళేశ్వరం పేరుతో మాజీ సీఎం కేసీఆర్ రూ.లక్ష కోట్లు మింగాడని, ఆ ప్రాజెక్టు కూలడానికి కారణమైన ఆయన్ను ఉరేసినా పాపం పోదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కు ఓట్ల మీద ధ్యాస తప్ప.. పేదలకు సన్నబియ్యం పంపిణీ, వ్యవసాయానికి సాగు నీరు అందించేలా ప్రాజెక్టుల నిర్మాణాల పూర్తిపై ధ్యాసే లేదని విమ ర్శించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ హయాంలో నాటి సీఎం కేసీఆర్.. వరి పండిస్తే ఉరి తప్పదని రైతులను హెచ్చరించి.. ఆయన మాత్రం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్లో వరి పండించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉండి ఎస్ఎల్బీసీని పూర్తి చేయించలేకపోయారని విమర్శించారు. ఎన్టీఆర్ వచ్చినా.. ఆగని పథకందివంగత ప్రధాని ఇందిరా గాంధీ పేదలకు రోటి, కపడ, మకాన్లు అందించాలనే లక్ష్యంతో నాడు 25 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేశారని చెప్పారు. ఈ క్రమంలోనే 1982లో నాటి సీఎం కోట్ల విజయభాస్కర్ రెడ్డి రూ.1.90 పైసలకు కేజీ బియ్యం పథకాన్ని ప్రారంభిం చారని, ఆ తర్వాత కొద్ది రోజులకే ప్రభుత్వం మారడం.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఎన్టీఆర్ సీఎం అయ్యారన్నారు. ప్రభుత్వం మారినా సీనియర్ నేతలు జానారెడ్డి, కేవీ సత్యనారాయణ సూచనతో ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం అందించారని గుర్తుచే శారు. 1957లో ప్రధాని నెహ్రూ.. పీడీఎఫ్ ద్వారా ఆహార భద్రత తీసుకువస్తే, సోనియా గాంధీ భద్రత చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించార న్నారు. వారి ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం దనవం తులు తినే సన్నబియ్యాన్ని పేదలు, దళితులు, గిరిజ నులు, మైనార్టీలకు అందించాలని నిర్ణయించింద న్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం అందిస్తున్న దొడ్డు బియ్యం తినడానికి ప్రజలు ఇష్టపడటం లేదని.. అందుకే ప్రజలు ఆ బియ్యాన్ని విక్రయిస్తుండటంతో మిల్లర్లే కొని ప్రభుత్వానికి అమ్మేస్తున్నారన్నారు. మిల్లర్లు, దళారులు కుమ్మక్కై దొడ్డు బియ్యం విషయంలో రూ.10 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వం గుర్తించిందన్నారు.

### రూ.500 బోనస్..

రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు సన్నబియ్యం అందిం చాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి 6 కేజీల బియ్యం అందించేందుకు ముందుకు వచ్చిందని ఎకరాల్లో సన్న ధాన్యం పండిస్తే.. కేవలం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 8 లక్షల ఎకరాల్లో ధాన్యం పండి స్తున్నారని అన్నారు. రైతులు పండించే ధాన్యం ప్రతీ గింజతోపాటు సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన సాగునీటితో సంబంధం లేకుండానే రాష్ట్రంలో 1.56 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామన్నారు.

### రూ.33 వేల కోట్ల రైతు బంధు..

రైతు భరోసా, రైతుబంధు పేరుతో ఇప్పటికే రైతులకు రూ.33 వేల కోట్లను లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేశామన్నారు. సన్న బియ్యం కొనుగో లుకు సంబంధించిన రూ.500 బోనస్తో సహా రూ.1200 కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో 30 రోజులైనా ధాన్యం డబ్బులు రాలేదని, తమ ప్రభుత్వం మాత్రం 3 రోజుల్లో నగదు చెల్లిస్తుంద న్నారు. మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అకుంఠిత దీక్ష వల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టడం, పడవబడ్డ భూములను సాగులోకి తీసుకొస్తున్నామన్నారు. నల్లగొండ జిల్లాకు చరిత్రలో గొప్ప పేరు కలిగిన దేశ మొదటి ప్రధాని నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించిన పార్లమెంటు సభ్యుడు రావి నారాయణరెడ్డి అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేసి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకొచ్చారని, జిల్లా పౌరుషాల గడ్డ అని రేవంత్ కొనియాడారు.. పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మందుల సామ్యేల్, బాలు నాయక్, వేముల వీరేశం ఉన్నారు.

# 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

### పేదల ఆహారభద్రతకు ప్రభుత్వం పెద్దపీట

### 85 శాతం పేదలకు నాణ్యమైన

### సన్నబియ్యం అందజేత

### కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల

### త్యాగం వేల కట్ట లేనిది

### హుజూర్ నగర్ సభలో


### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్:** అణగారిన,బడుగు,బలహీన వర్గాల దళిత,గిరిజన,బి.సి మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలి అన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.అందులో భాగంగానే రాష్ట్రంలోని 85 శాతాని కి పై చిలుకు నిరుపేదలందరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమా న్ని ప్రారంభించామన్నారు. యావత్ భారత దేశంలో నే ఈ తరహా ప్రయోగం చేపట్టడం తెలంగాణా రాష్ట్రంలోనే మొట్ట మొదలని ఆయన తేల్చిచెప్పారు. ఉగాది పర్వదినం పురస్కరించుకు ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ లో ప్రారంభించా రు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసనసభాపతి ప్రసాద్ రావు మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీదర్ బా బు,అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కోదాడ శాసనసభ్యు రాలు ఉత్తమ్ పద్మావతీలతో పా టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,పౌర సరఫరా లశా ఖా కార్యదర్శి డి.ఎస్.చౌహన్ పలువురు శాసనసభ్యులు, లోక సభ సభ్యులు, శాసనమండలి స భ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 10,665 కోట్లు ఖర్చు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసినా సంకల్పం నెరవే రలే దన్నారు.పైగా దొడ్డు బియ్యం దారి తప్పి కోళ్ల ఫారాలకు,బీర్ల కంపెనీ లకు చేరాయన్నారు. బి.ఆర్.ఎస్ పాలకులు ఎటువంటి మార్పుకు ప్రయత్నం చేయలేదన్నా రు. ప్రస్తుత ప్రభుత్వం పరిస్థితిని లోతుగా అధ్యయనం చేసిన మీద ట దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేలందరికీ సన్న బియ్యం పం పిణీ చేయాలన్న విప్లవాత్మకమైన మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకా రం చుట్టిందన్నారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో కుడా బి.ఆర్.ఎస్ పాలకులు ఉదాసీనంగా వ్యవహరించారని ఆయన విమర్శించారు. కేవలం ఉప ఎన్నికల సమయంలో మాత్రమే బి.ఆర్.ఎస్ పాలకులకు తెల్ల రేషన్ కార్డులు గుర్తుకు వచ్చే వన్నారు. దీనిని గమనించిన కాంగ్రె స్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుల మంజూరికి నిర్ణయం తీసుకుంద న్నారు. తద్వారా 30 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు.ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం 2.85 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా ప్రస్తుతం వచ్చిన దరఖాస్తుల ప్రకారం ఆ సంఖ్య 3.10 కోట్లకు చేరనుంద న్నారు.ఉచితంగా సన్నబియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం తీ సుకున్న చారిత్రాత్మకమైన ఘట్టం తో రాష్ట్ర వ్యాప్తంగా 85 శాతం అంటే 3.10 కోట్ల మంది లబ్ధిదారు లకు ప్రయోజనం చేకూరనుంద న్నారు. అటువంటి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఇక్కడి నుండి ప్రారం భించడం ఈ ప్రాంత ప్రజల అదృష్ట మని ఆయన అభివర్ణించారు హుజుర్నగర్,కోదాడ నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీకి కంచు కోట లని అందుకు ఇక్కడి కాంగ్రెస్ కార్య కర్తలు చిందించిన స్వేదం,వారి త్యాగాల ఫలితమే నన్నారు. అందుకే లోకసభ ఎన్నికలలో ఒకే ఒక నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజారిటీ దాటించి దేశ చరిత్రలోనే రికార్డు సృష్టించిన చరిత్ర వెనుక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శ్రమ ఉంద ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్ప ష్టం చేశారు.

# 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

మొదటి పేజీ తరువాయి



విషయాలను గవర్నర్ కు సీఎం వివరించినట్లు సమాచారం. సీఎం. గవర్నర్లు ఇరువురు ప్రత్యేకంగా సంభాషించుకున్నట్లు తెలిసింది. ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణ గురించి అధికారి కంగా 'సీఎం' రేవంత్ గవర్నర్కు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. వచ్చేనెల 3వ తేదీ నాడు మంత్రివర విసర ణలో భాగంగా నలుగురిని కేబినెట్లోకి తీసుకోనున్నట్లు గవర్నరు సీఎం ం వివరిం చినట్టు తెలిసింది. దానికి తోడు ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలు, సన్నబియ్యం పంపిణీ పథకం గురించి తెలియజేసి నట్టు సమాచారం. ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించిన బిల్లులు, తీర్మాణాలను తదితర వాటిని ఆయనకు వివరించినట్టు తెలిసింది.

### మంత్రి వర్గంలోకి ఆ నలుగురు..

గవర్నర్ తో భేటీ సందర్భంగా మంత్రి వర్గంలోకి ఎవరెవరినీ తీసుకుంటారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే నలుగురి పేర్లను అధిష్టానం ఖరారు చేసినట్లుగా అధికార పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఉమ్మడి నిజా మాబాద్ జిల్లా నుంచి సుదర్శన్రెడ్డి, నల్ల గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజ గోపాల్రెడ్డి.. మహబూబ్నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్కు అవకాశం ఇవ్వాల ని కాంగ్రెస్ పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చినట్టుగా తెలిసింది. అయితే, చిన్నగి, నిమిషంలో ఏమైనా కొత్త పేరు చేరుతాయా? అనేది తీవ్ర ఉత్కంఠను రేపుతున్నది.

# విశ్వావసులో రియల్ పరుగులు

**ప్రజలు మెచ్చేలా రేవంత్ రెడ్డి పాలన.. సీఎంకు బుధ మహర్దశ.. కానీ విపరీతమైన నరఘోష**

**పంచాంగ శ్రవణంలో సంతోషకుమార్ శాస్త్రి**

**ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు**

**పెట్టుబడుల నగరం 'ఫ్యూచర్ సిటీ' : సీఎం**



**రవీంద్రభారతి, మార్చి 30 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల నగరమని, లక్షలాది మందికి ఉపాధి కల్పించేలా ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన ఉగాది వేడుకలను ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు అర్చకులు భద్రాచలం రాములవారి కళ్యాణానికి ఆహ్వానిస్తూ ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం పండితులు బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి పంచాంగ పఠనం చేశారు. విశ్వావసు నామ సంవత్సరంలో తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుందని చెప్పారు. పాలకులకు పాలన భారమైనప్పటికీ, విశ్వావసు నామ సంవత్సరంలో ధనం వస్తుందని, రిజిస్ట్రేషన్లు పెరిగి రియల్ ఎస్టేట్ రంగం పరుగులు పెడుతుందన్నారు. రాజు ఒంటి చేత్తో బాధ్యతలు మోస్తారని, సేనాధిపతి శని అయ్యాడని, శాంతి భద్రతల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తారని అన్నారు. ఉభయ రాష్ట్రాల పాలకులు పోటీపడి పని చేస్తారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలు మెచ్చే విధంగా పాలన చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో వర్షాలకు ఇబ్బంది లేదని, పంటలు పండుతాయని, ఎర్రటి భూములు మంచి ఫలితాలు ఇస్తాయని తెలిపారు. నీళ్ల విషయంలో పొరుగు రాష్ట్రాలతో ఇబ్బందులు వస్తాయని, కానీ ముఖ్యమంత్రి వాటిని అధిగమిస్తారని చెప్పారు. పాలనలో ఆచితూచి అడుగులు వేయాలని, రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులు తెచ్చే ప్రయత్నం అధికంగా జరుగుతుందని తెలిపారు.

**సీఎంకు విపరీతమైన నరఘోష**

పంచామాధి, సప్తామాధిపతి వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డికి బుధుడి మహాదశ మొన్ననే ప్రారంభమైందన్నారు. సీఎంకు పేరు ప్రఖ్యాతలతో పాటు విపరీతమైన నరఘోష కలిచివేస్తోందని అన్నారు. దీంతో సీఎం రేవంత్ చిరునవ్వులు చిందిస్తూ పండితుడి వైపు చూసి ఆయన మాటలను ఆసక్తిగా విన్నారు. వృశ్చికరాసి, వృశ్చిక లగ్నం ప్రధానమంత్రిదని, ఈ ఏడాది ఆయనకు మధ్యస్థ స్థితిలో ఉంటుందన్నారు.

**పెట్టుబడుల నగరంగా ఫ్యూచర్ సిటీ....**

ప్రజాసంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ షడ్రుచుల కలయికలా ఉందని అన్నారు. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి యత్నిసున్నామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ప్రజలు నివసించే నగరమే కాదని, పెట్టుబడుల నగరమని అన్నారు. శ్రీమంతుల మాదిరే పేదలు కూడా సన్నబియ్యం తినాలని ఆకాంక్షించారు. కాగా, తెలుగుదనం ఉట్టిపడేలా అట్టహాసంగా జరిగిన ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

**పథకాలు బాగు, పంటలు మెండు!**

విశ్వావవసు నామ సంవత్సరంలో రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని, పంటలు విశేషంగా పండుతాయని పంచాంగ శ్రవణ కర్త శ్రీనివాస మూర్తి వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలూ బాగుగా అమలవుతాయన్నారు. గాంధీభవన్‌లో ఆదివారం ఆయన పంచాంగ పఠనం చేశారు. ఈ ఏడాది వరి, తృణధాన్యాలు అధికంగా పండుతాయని, విదేశాలకు ఎగుమతి జరుగుతుందన్నారు. అదనపు విద్యుత్ ఉత్పత్తి జరిగి విద్యుత్ కొరత ఉండే అవకాశం తక్కువగా ఉందన్నారు. నూతన పరిశ్రమలు వస్తాయని, దేశమంతా గృహ నిర్మాణ పథకాలు బాగా అమలవుతాయని చెప్పారు. దేశ సరిహద్దుల్లో యుద్ధం జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, సీఎం రేవంత్, మంత్రులు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తున్నారని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలని టీపీసీసీ చీఫ్ మహేషగౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఎన్నిక ఏదైనా బీఆర్ఎస్‌కు విజయం తథ్యం

**రాష్ట్రంలో పాలన కుంటుపడుతది**

**ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు**

**పంచాంగ పఠనంలో రాజేశ్వర సిద్ధాంతి**

**తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు**

**కేటీఆర్ సహా బీఆర్ఎస్ ముఖ్యనేతల హాజరు**



**హైదరాబాద్, మార్చి 30 :** విశ్వావసు నామ తెలుగు సంవత్సరంలో తెలంగాణలో పాలన కుంటుపడుతుందని, ప్రభుత్వ పథకాలు అంతంతమాత్రంగానే అమలవుతాయని, తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని పంచాంగకర్త రాజశ్వేర సిద్ధాంతి ఉద్ఘాటించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శ్రీనివాస్‌రెడ్డి, వాణీదేవి, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మన్నె గోవర్ధన్, కవిత, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాముల విగ్రహాలకు పూజలు నిర్వహించారు. అనంతరం రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ పఠనం చేశారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని, ఈ రాశివారికి ఆదాయం 8, వ్యయం 2, రాజ్యపూజ్యం 7, అవమానం 3గా ఉన్నదని తెలిపారు. ఈ ఏడాది కేసీఆర్‌కు అన్ని శుభఫలితాలు కలుగుతాయని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని, మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు. వర్షాలు విరివిగా కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని, అయితే అతివృష్టి కారణంగా నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. రైతులు రుతువుల ఆధారంగా పంటలు వేసుకోవాలని సూచించారు. పప్పు దినుసులు విరివిగా పండుతాయని చెప్పారు. స్వార్థపూరిత ఆలోచనలు పెరిగిపోయి ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విబేధాలు తారాస్థాయికి చేరుతాయని తెలిపారు. రాష్ట్ర పాలనాధిపతి అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిది కన్యారాశి అని, ఇన్నాళ్లు మంచిస్థితిలో ఉన్న బృహస్పతి మే 14 తర్వాత స్థానచలనం చెందుతారని, తద్వారా రేవంత్‌రెడ్డికి పదవీ గండం పొంచి ఉందని చెప్పారు.


సీటును కాపాడుకొనేందుకు ఆయన జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే వరకు ఏ ఎన్నిక వచ్చినా బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్‌ది ధనస్సు రాశి అయినందున పార్టీతోపాటు ముఖ్య నాయకులపై మీడియాలో దుష్ప్రచారం పెరిగిపోతుందని, నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలతో మమేకమైన నాయకులకు విశేష ఆదరణ లభిస్తుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని, కేంద్రం నుంచి వచ్చే నిధులు ప్రజలకు చేరే అవకాశం లేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరి నాటికి పోలీసుల అధికారాలు అపరిమితంగా పెరుగుతాయని, వారు పాలకుల చెప్పుచేతల్లో నడుస్తారని తెలిపారు. చిన్నపరిశ్రమలు వృద్ధి చెందే అవకాశం ఉందని, ముఖ్యంగా వస్త్రపరిశ్రమ ప్రగతి పథంలో ముందుకెళుతుందని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఒడిదొడుకులు తప్పవని, భూములపై పెట్టుబడి పెట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే నష్టపోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు.

## ఉగాది అంటే షడ్రుచుల వేడుక

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి 30 :** 'ఉగాది అంటే షడ్రుచుల వేడుక.. కష్టసుఖాల కలయిక.. పంచాంగ శ్రవణాలు.. తరాలు మారినా తరగని సాంప్రదాయలు..' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను సమానంగా స్వీకరించాలనే తాత్వికతను బోధించే గొప్ప పండుగ అని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కొత్త ఆశలు, కోటి ఆకాంక్షలతో మొదలైన విశ్వవసు నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు సకల విజయాలు సిద్ధించాలని కేటీఆర్ అభిలషించారు.

# నీళ్లు మాత్రమే సరిపోవు



రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సూర్యతాపానికి శరీరంలో ఉన్న నీళ్లు అమాంతం హరించుకుపోతాయి. తగినన్ని నీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ కారణంగా ఆరోగ్యంపై దుష్ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. చాలామందికి నీళ్లు తగినన్ని తాగాలనే విషయం తెలుసు. దీంతో దాహంగా అనిపించిన వెంటనే నీళ్లు తాగేస్తుంటారు. కానీ, పోషకాహార నిపుణుల అభిప్రాయంలో బాగా దాహంగా ఉన్నప్పుడు నీళ్లు తాగడం ఒక్కటి మాత్రమే సరిపోదట. ఇక శరీరంలో నీటి శాతం బాగా పడిపోయినప్పుడు దాహంగా అనిపిస్తుంది. డీహైడ్రేషన్ అంటే ఇదే! దీని కారణంగా తలనొప్పి, కండరాలు పట్టేయడం (మజిల్ క్రాంప్స్), మగత, బ్రెయిన్ ఫాగ్ (తల తిప్పడం), పని చేసే శక్తి తగ్గడం లాంటివి తలెత్తుతాయి. కాబట్టి శరీరం తగినంత హైడ్రేటెడ్‌గా ఉండాలంటే కొన్ని చిట్కాలను పాటించాలి.

పొద్దున నిద్ర లేవగానే నీళ్లు తాగాలి. రాత్రంతా నిద్రిస్తాం కాబట్టి, ఇలా చేయడం వల్ల శరీరం మళ్లీ రీహైడ్రేట్ అయిపోతుంది. తాజాగా అనిపిస్తుంది.

రోజుకు దాదాపు 12 నుంచి 15 గ్లాసుల నీళ్లు తాగే ప్రయత్నం చేయాలి. దీనికోసం హెచ్చరించడానికి అలారం లాంటిది ఏర్పాటు చేసుకుంటే మంచిది.

నీళ్లకు అదనంగా కీరదోస, సెలెరీ (కొత్తిమీరను పోలిన ఆకు), పుచ్చపండు లాంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.

మూత్రం రంగును గమనిస్తూ ఉండాలి. శరీరంలో హైడ్రేషన్ స్థాయిలకు సంబంధించి ఇది ఓ సంకేతంలా పనిచేస్తుంది.

మూత్రం లేత పసుపు రంగులో కానీ, స్వచ్ఛంగా కానీ ఉంటే శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉన్నట్టు. గాఢమైన పసుపు, నారింజ రంగులో ఉంటే డీహైడ్రేషన్‌గా పరిగణించాలి.

ఇక శరీరంలో తగినంత హైడ్రేషన్ కోసం తాగే నీళ్లలో కరిగిపోయే ఎలక్ట్రోలైట్ ఎఫర్వెసెంట్ గోలీలు వేసుకోవచ్చు. అయితే, వీటిని వాడటానికి ముందు డాక్టర్ సలహా తప్పనిసరి.

**ఇవీ ప్రయోజనాలు**

శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

తగినంత హైడ్రేషన్ ఉంటే చక్కెర మీదకు నాలుక గుంజదు. దీంతో బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది.

జ్ఞాపకశక్తి సామర్థ్యం పెరుగుతుంది. ఆందోళన అదుపులో ఉంటుంది.

మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్ల సమస్యను నివారిస్తుంది.

మలబద్ధకాన్ని నివారించడంలో ఉపకరిస్తుంది.

అందువల్ల ఒక్క దాహం తీర్చుకోవడం గురించి మాత్రమే ఆలోచించకుండా మీ శరీర, మానసిక ఆరోగ్యానికి తగినన్ని పోషకాలు అందించడం పైనా మనసు పెట్టాలి.

# యువతరంలో ఎముకల సమస్యలు

కొన్నేళ్లుగా యువతరంలో కూడా ఎముకలకు సంబంధించిన రుగ్మతలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. 20 ఏళ్లకే ఎముకలు బలహీనమైపోతున్నాయి. పెళుసుబారుతున్నాయి. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ధూమపానం, మద్యపానం, శారీరక కదలికలు లేకపోవడం, ఊబకాయం, క్యాల్షియం, విటమిన్ డి లోపం మొదలైన కారణాల వల్ల ఎముకల సాంద్రత తగ్గుతున్నది. ఇది ఆస్టియోపొరోసిస్, ఆర్థరైటిస్ వంటి ఎముకల సమస్యలకు దారితీస్తున్నది.

పాదాల్లో నొప్పి ఉండటం ఈ రోజుల్లో సాధారణ సమస్యగా మారింది. సరిపోని షూలు ధరించడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చోవడం వల్ల ఇలా జరుగుతుంది. వీటికి అదనంగా జీవనశైలి వ్యాధులు కూడా పాదాలపై దాడి చేస్తున్నాయి. మడమ, అరికాలు ప్రాంతంలో కొంతమందికి విపరీతమైన నొప్పి ఉంటుంది. ఇంకొంతమందిలో మడమ, చీలమండ (యాంకిల్) మధ్య ఉంటుంది. ఎక్కువమంది మాత్రం నాడీ వ్యవస్థ రుగ్మత అయిన న్యూరోపతిక్ పెయిన్ వల్ల నొప్పితో బాధ పడుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎముకల నొప్పి, కీళ్లనొప్పి నుంచి విముక్తి పొందడానికి కొన్ని పరిష్కారాలు ఉన్నాయి.

**కారణాలు**



డయాబెటిస్, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ లాంటివి కాళ్లలో నొప్పులకు కారణమవుతాయి.

తప్పుడు భంగిమలో కూర్చోవడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అధిక బరువు, విటమిన్ డి లోపించడం, క్యాల్షియం లోపం వల్ల యువతలో ఆర్థరైటిస్ ఎక్కువగా కనిపిస్తున్నది.

కీళ్లనొప్పులు ఉంటే ప్రాసెస్డ్ ఆహారాలు, గ్లూటెన్ ఆహారం, అధిక మోతాదులో చక్కెర, ఉప్పు ఉన్న ఆహారాన్ని తీసుకోకూడదు.

శరీర బరువు పెరగకుండా చూసుకోవడం, ధూమపానం వదిలిపెట్టడం, సరైన భంగిమలో కూర్చోవడం మొదలైన వాటితో కీళ్లనొప్పులను నివారించుకోవచ్చు.

వేసవిలో కీళ్లనొప్పులు

శరీరంలో తగినంత నీరు లేకపోవడం.

చల్లటినీళ్లు, శీతల పానీయాలు తీసుకోవడం.

ఏసీ, కూలర్ నుంచి వచ్చే గాలి. మినరల్స్ లోపించడం.

# రోడ్ నెట్‌వర్క్‌లో తెలంగాణ భేష్!

**రాష్ట్రంలో ప్రతి 100 చ.కి.మీ.లకు 99.29 కిలోమీటర్ల డెన్సిటీ**

**ఎన్‌హెచ్‌ల సగటు 4.41 శాతమే**

**హైదరాబాద్, మార్చి 30 :** రోడ్ నెట్‌వర్క్‌లో తెలంగాణ ఎంతో ప్రగతి సాధించింది. రాష్ట్రంలో రోడ్ల డెన్సిటీ ప్రతి 100 చ.కి.మీలకు 99.29 కిలోమీటర్లు ఉండడమే అందుకు నిదర్శనం. జాతీయ రహదారుల సగటు డెన్సిటీ 4.41 శాతం మాత్రమే.

సామాజిక, ఆర్థిక సర్వే ప్రకారం ప్రభుత్వం విడుదల చేసిన సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ప్రకారం.. ప్రస్తుతం తెలంగాణలో రోడ్ డెన్సిటీ(సాంద్రత) సగటున ప్రతి చదరపు కిలోమీటర్‌కు 99.29 కిలోమీటర్లుగా ఉంది. హైదరాబాద్‌లో ఇది ఇంకా ఎక్కువ. మహానగరంలో ప్రతి 100 చ.కి.మీ.ల వైశాల్యానికి 1,332.85 కిలోమీటర్లుగా ఉంది. మేడ్చల్ మల్కాజిగిరిలో 385.43 కిలోమీటర్లు, రంగారెడ్డిలో 158.36 కిలోమీటర్లు, అతి తక్కువగా ములుగులో 41.25 కిలోమీటర్లు, భద్రాద్రి కొత్తగూడెంలో 61.01 కిలోమీటర్లుగా ఉంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల డెన్సిటీ ప్రతి 100 చ.కి.మీల వైశాల్యానికి కేవలం 4.45 కిలోమీటర్లు ఉండగా, జాతీయ సగటు 4.41 కిలోమీటర్లుగా ఉంది. తెలంగాణలో రోడ్ల డెన్సిటీ ఎంతో మెరుగ్గా ఉన్నట్టు దీనిబట్టి స్పష్టమవుతున్నది. తెలంగాణ ఏర్పాటయ్యాక పదేండ్ల పాటు బీఆర్ఎస్ సర్కారు అత్యధికంగా రోడ్లను నిర్మించడంతోనే ఈ ఘనత సాధ్యమైంది. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో రహదారుల పరిస్థితి అత్యంత అధ్వానంగా ఉన్న విషయం విదితమే. జాతీయ రహదారులు కూడా చాలా తకువగా ఉండేవి. రోడ్లన్నీ గుంతలమయమే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అధికారం చేపట్టిన బీఆర్ఎస్ రహదారులను పెద్దయెత్తున నిర్మించింది. గ్రామాల్లోని రోడ్లతోపాటు మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు, జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లే రహదారులను అభివృద్ధి చేసింది. కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతోపాటు వాటిని జాతీయ, రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేసింది. ముఖ్యంగా గ్రామాల్లో పెద్దయెత్తున సీసీ రోడ్లను నిర్మించింది. ఫలితంగా రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, జీహెచ్‌ఎంసీ తదితర శాఖల పరిధిలో అన్నిరకాల రహదారులు కలుపుకొని మొత్తం రోడ్ నెట్‌వర్క్ 1,11,730 కిలోమీటర్లకు చేరుకున్నది. ఇందులో సగానికిపైగా బ్లాక్‌టాప్ రోడ్లు ఉండగా, మిగిలినవి సీసీ, మెటల్ రోడ్లు.



మానేరు జనత
తెలుగు దినపత్రిక · ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
ఆదివారం 30 మార్చి 2025




## రూ.55 వేలకు దిగిరానున్న బంగారం ధర

బంగారాన్ని అమితంగా ఇష్టపడేది ఎవరంటే.. భారతీయులు అనే సమాధానం వినిపిస్తుంది. మన దేశంలో ఆభరణం, అక్కరకు ఆదుకునే నేస్తం, పెట్టుబడి ఇలా ఏదైనా సరే.. అది పుత్తడే అవుతుంది. అయితే గత కొన్నాళ్లుగా బంగారం ధరలు రాకెట్ కన్నా వేగంగా దూసుకుపోతూ.. చుక్కలను తాకుతున్నాయి. ప్రస్తుతం ఆల్ టైమ్ గరిష్టాల వద్ద అమ్ముడవుతున్నాయి. చాలా మంది నిపుణులు భవష్యత్తులో పసిడి రేటు మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. పది గ్రాముల గోల్డ్ ధర లక్ష రూపాయలు దాటిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే వార్తలు.. పసిడి ప్రియుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. అలా భయపడుతున్న వారందరికి ఓ శుభవార్త.. భవిష్యత్తులో బంగారం ధర భారీగా దిగి రానుందట. 10 గ్రాముల రేటు ఏకంగా 55 వేల రూపాయలకు పడిపోయే అవకాశం ఉందంటున్నారు. ఆ వివరాలు..

బంగారం రేటు అంతర్జాతీయ పరిస్థితులు.. ముఖ్యంగా అమెరికా డాలర్ విలువ, ఫెడరల్ బ్యాంకు నిర్ణయాల మీద ఆధారపడి ఉంటుంది. దీనిలో భాగంగానే ట్రంప్ పాలన ప్రారంభమైన తర్వాత విధాన పరమైన అయోమయంలో ఉన్న పెట్టుబడిదారులు.. సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. దాంతో పసిడి రేటు భారీగా పెరుగుతూ వచ్చింది. అయితే దీర్ఘకాలికంగా చూస్తే మాత్రం బంగారం ధరలను దిగి వచ్చే అవకాశం ఉంది అంటున్నారు బులియన్ మార్కెట్ విశ్లేషకులు. బంగారం ధరలను తగ్గించే కొన్ని కీలక అంశాల గురించి వారు వివరిస్తున్నారు.

మార్నింగ్‌స్టార్ నిపుణుడు జాన్ మిల్స్ అనే వ్యక్తి బంగారం ధరలపై ఆశావహంగా లేని అంచనాలను వెల్లడించాడు. ఆయన చెప్పిన దాని ప్రకారం చూస్తే.. భవిష్యత్తులో గోల్డ్ రేటు భారీగా దిగి వచ్చే ఛాన్స్ ఉంది. అయితే వాల్ స్ట్రీట్‌లో మాత్రం చాలా మంది పుత్తడి ధర మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. కానీ మిల్స్ మాత్రం దీనికి భిన్నమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వారం బంగారం అత్యధిక ధరను చేరుకున్నప్పటికీ.. రానున్న ఐదేళ్లలో అది 1,820 డాలర్లకు పడిపోవచ్చని మిల్స్ అంచనా వేశాడు.

55 వేలకు దిగి రానున్న ధర..

మిల్స్ అంచనా ప్రకారం.. రానున్న రోజుల్లో బంగారం ధర రూ.55 వేలకు పడిపోవచ్చు. ప్రస్తుతం బంగారం ధర అత్యధికంగా 3,000 డాలర్ల వద్ద ఉంది. అంటే ఈ రేటుతో పోలిస్తే వచ్చే ఐదేళ్లలో పసిడి రేటు 38 శాతం మేర తగ్గొచ్చు అని మిల్స్ అంచనా వేస్తున్నాడు. గత 12 నెలల్లో వచ్చిన లాభాలు కూడా హరించుకుపోతాయి అంటున్నాడు. ఇక శుక్రవారం నాడు గోల్డ్ ఔన్సు ధర 3,080 డాలర్ల వద్ద ట్రేడయింది. ఇది ఇప్పటి వరకు అల్ టైమ్ గరిష్ట ధర.

మిల్స్ ప్రకారం రానున్న రోజుల్లో బంగారం ధరను తగ్గించే అంశాలు ప్రధానంగా రెండు ఉన్నాయి. అవి

1.మార్కెట్లో సరఫరా పెరగడం..

ప్రస్తుత బంగారం ధరలు ఎక్కువగా ఉండటంతో, గోల్డ్ తవ్వకాలు అధికమయ్యాయి. రానున్న రోజుల్లో ఈ అధిక సరఫరా పసిడి రేటుపై ఒత్తిడిని కలిగించవచ్చు అని చెప్పుకొస్తున్నాడు. ముఖ్యంగా బంగారం ఉత్పత్తిలో ముందున్న ఆస్ట్రేలియా వంటి దేశాల్లో గోల్డ్ మైనింగ్ ఎక్కువయ్యే అవకాశముంది. అలానే వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం 2024 రెండో త్రైమాసికంలో బంగారం మైనింగ్ అత్యధిక లాభదాయకమైన రంగంగా మారిందని వెల్లడించింది.

2.ఇక రెండో అంశానికి వస్తే.. పాత బంగారం ఎక్కువగా రీసైకిల్ అవ్వడంతో సరఫరా మరింత పెరిగే అవకాశం ఉందని మిల్స్ అంచనా వేస్తున్నాడు.

మిల్స్ ప్రకారం.. బంగారం ధరలు సాధారణంగా తాత్కాలిక ఆర్థిక సంక్షోభాల ప్రభావంతో మార్పులకు గురవుతుంటాయి. అయితే దీర్ఘకాలికంగా చూసినప్పుడు ఈ ప్రభావం తగ్గిపోతుందని మిల్స్ చెప్పుకొచ్చాడు. ఉదాహరణకు, 2020లో కరోనా మహమ్మారి కారణంగా బంగారం ధరలు తాత్కాలికంగా పెరిగినా, ఆ తర్వాత దిగి వచ్చాయి. 2023 చివరిలో తిరిగి మళ్లీ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. రానున్న ఐదేళ్లలో బంగారం ధరలు గతంలో మాదిరే దిగి వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక మిల్స్ చెప్పినట్లు రానున్న ఐదేళ్లలో బంగారం ధరలు దిగి వస్తే.. పేద, మధ్య తరగతి వారు పసిడి కొనే ధైర్యం చేస్తారు అంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు.

## యూట్యూబ్ ఛానెల్ ద్వారా మోదీకి ఒకే వీడియోకు
# కోటికిపైగా ఆదాయం..

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సోషల్ మీడియాలో ఫుల్ ఫాలోయింగ్ ఉంది. ఇండియాలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఆయన అకౌంట్లను ఫాలో అయ్యే వారు కోట్లలో ఉన్నారు. ఆయన నాయకత్వం, ఆలోచనలు, చర్చల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ప్రజలతో కనెక్ట్ అవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటారు. ఏదైనా ఘటనలు జరిగినప్పుడు వెంటనే స్పందిస్తారు. ఇదే సమయంలో ప్రధాని మోదీకి సంబంధించిన యూట్యూబ్ ఛానల్ కూడా మంచి ఫాలోవర్లను దక్కించుకుంది.




ఈ క్రమంలో మోదీ యూట్యూబ్ ఛానెల్□ను ఏకంగా 2.74 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. ఇదే సమయంలో మోదీ తన యూట్యూబ్ ఛానెల్□ ద్వారా ఒక్క వీడియోతోనే ఏకంగా కోటి రూపాయలకుపైగా సంపాదించారు. అవును మీరు చదివింది నిజమే. ఎలాగంటే ఇటీవల మార్చి 2న వనతారా వన్యప్రాణుల రక్షణ, పునరావాస కేంద్రాన్ని మోదీ సందర్శించారు. దాదాపు 3,000 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న వంటారా, రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జామ్‌నగర్ శుద్ధి కర్మాగారంలో ఏర్పాటు చేశారు. ఇది ఏనుగులు సహా పలు రకాల వన్యప్రాణుల సంక్షేమం కోసం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ యూట్యూబ్ ఛానెల్లో వనతార ప్రాజెక్టును సందర్శించిన వీడియోను అప్‌లోడ్ చేశారు. దీంతో ఇప్పటివరకు ఆ వీడియో దాదాపు 50.4 కోట్ల మంది వీక్షించారు. అంటే ఈ ఒక్క వీడియో ద్వారనే ప్రధాని మోదీ కోటి రూపాయలకు పైగా సంపాదించారని చెప్పవచ్చు. ప్రధాని మోదీ ఛానల్ బ్లాగ్ కేటగిరీ ఛానల్. దీనిలో దాదాపు 4 నుంచి 5 వేల వీక్షణలపై ఒక డాలర్ ఆదాయం వస్తుంది. ఆ విధంగా చూస్తే, ఈ వీడియో దాదాపు 126000 డాలర్లు సంపాదించింది. వీటిని మన భారతీయ రూపాయల్లోకి చూస్తే అది రూ. 1,07,80,396.20 అవుతుంది. ఈ విధంగా మోదీ ఒక్క వీడియో ద్వారా కోటి రూపాయలు సంపాదించారు.

ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఆన్‌లైన్ సోషల్ మీడియా ద్వారా ఆయన స్థాయిని ఎలా పెంచుకున్నారో కూడా ఇది చూపిస్తుందని చెప్పవచ్చు. ఇప్పుడు, ప్రపంచవ్యాప్తంగా అనేక మంది వ్యక్తులు, అభిమానులు, రాజకీయ వర్గాలు, సంస్థలు, ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఆయనను అనుసరిస్తూ సమాచారం తెలుసుకోవడంతోపాటు వారి ఆలోచనలు పంచుకుంటున్నారు.

## జీతాల పెంపు 2027 వరకు ఆలస్యం కానుందా..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 8వ వేతన సంఘంపై (8th Pay Commission) చాలా ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇది జనవరి 2026 నుంచి అమలయ్యే అవకాశాలు తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం, ఈ ప్రక్రియ ఆలస్యం కావచ్చని అంటున్నారు. సవరించిన వేతన స్కేల్, పెన్షన్ పెంపు 2027 ప్రారంభంలో అమలు చేయనున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో కమిషన్ సిఫార్సులను ఖరారు చేయడానికి దాదాపు 15 నుంచి 18 నెలల సమయం పట్టవచ్చు. దీంతో ఇంకా ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉందని ఆయా వర్గాలు చెబుతున్నాయి.




**8వ వేతన సంఘం ప్రారంభం**

ప్రభుత్వం జనవరి 16, 2025న 8వ వేతన సంఘం ఏర్పాటును అధికారికంగా ప్రకటించింది. ఆ తరువాత, కమిషన్ విధులు, నిబంధనలకు సంబంధించి అనేక ముఖ్యమైన ప్రక్రియలు ప్రారంభమయ్యాయి. నివేదికల ప్రకారం, వచ్చే నెలలో ఆమోదం పొందితే, కేంద్ర ప్రభుత్వం కమిషన్‌ను ఏప్రిల్ 2025లో పని ప్రారంభించడానికి అనుమతించవచ్చు.

**ఉద్యోగులు, ప్రభుత్వం మధ్య కౌన్సెలింగ్ ప్రక్రియ**

8వ వేతన సంఘం ను ఖరారు చేసే ముందు, సిబ్బంది, శిక్షణ శాఖ జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ సిబ్బంది వైపు నుంచి సూచనలను కోరింది. ఈ క్రమంలో కమిషన్.. సిఫార్సులు ఉద్యోగుల నిజమైన డిమాండ్లను ఎంతవరకు పరిగణనలోకి తీసుకుంటుందో నిర్ణయించడంలో ఈ ప్రక్రియ కీలకం అవుతుంది.

**శుభవార్త ఏంటంటే**

7వ వేతన సంఘం ప్రక్రియను పరిగణనలోకి తీసుకుంటే, 8వ వేతన సంఘం నివేదికను ప్రభుత్వం ఆమోదించి అమలు చేయడానికి అదనపు సమయం పడుతుందని అంచనా. దీని వలన వేతనాలు, పెన్షన్లలో వాస్తవ సమయం 2027కి చేరుతుందని అంటున్నారు. అయితే, శుభవార్త ఏంటంటే, కొత్త పే స్కేల్ అమలు చేయబడినప్పుడల్లా, ఉద్యోగులు, పెన్షనర్లు 12 నెలల జీతం, పెన్షన్ బకాయిలను పొందుతారని తెలుస్తోంది.

**ప్రభుత్వ ప్రతి స్పందన**

పార్లమెంటులో ఈ అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడిగారు. కమిషన్ నోటిఫికేషన్, ఛైర్‌పర్సన్, సభ్యుల నియామకం, మొత్తం కాలక్రమంపై నిర్ణయం తగిన సమయంలో తీసుకోబడుతుందని సమాధానంలో పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం జాగ్రత్తగా ముందుకు సాగుతోంది. తద్వారా అన్ని వాటాదారుల అభిప్రాయాలను తీసుకోవచ్చు. ఈ క్రమంలో మరికొంత సమయం పట్టే అవకాశముంది.

**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు**

JCM కింద, ఉద్యోగి సంస్థలు ప్రభుత్వం ముందు కొన్ని ప్రధాన డిమాండ్లను ఉంచాయి. వాటిలో డియర్‌నెస్ అలవెన్స్ (%ణా%) పునఃసమీక్ష, పదోన్నతి విధానంలో పారదర్శకత, గ్రాట్యుటీ పరిమితి పెంపు వంటి అంశాలు ఉన్నాయి. దీంతో పాటు, ఉద్యోగుల వాస్తవ స్థితిగతులు, మారుతున్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 8వ వేతన సంఘం సిఫార్సులు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## 30, 40, 50 ఏళ్లలో రిటైర్మెంట్ ప్రణాళిక ఇలా..



జీవితంలో మలి దశ ఆర్థిక అవసరాలను సమకూర్చుకునేందుకు వీలైనంత త్వరగా రిటైర్మెంట్ ప్రణాళికను ప్రారంభించడం మేలు. ఈ ప్లానింగ్‌లో ఏటేటా పెరుగుతున్న ధరలు, వైద్య ఖర్చులు, ఆయుర్దాయం వంటి అంశాలను తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. అప్పుడే రిటైర్మెంట్ అనంతర జీవితానికి తగినన్ని నిధులను పోగేయగలం. కానీ, తక్కువ ఆదాయం, కుటుంబ వ్యయ భారం వంటి సవాళ్ల కారణంగా చాలా మంది కెరీర్ ప్రారంభం నుంచే రిటైర్మెంట్ ప్లానింగ్‌కు శ్రీకారం చుట్టలేకపోతున్నారు. ఆలస్యమైనా ఫర్వాలేదు.. ఏదో ఒక దశలో మొదలు పెట్టడం చాలా ముఖ్యం. అవసరం కూడా. మరి 30, 40, 50 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రణాళిక ప్రారంభించే వారు అనుసరించాల్సిన వ్యూహాలేంటో తెలుసుకుందాం..

**30 లో..**

ముప్పై ఏళ్ల వయస్సు ఉన్నప్పుడు మీ నెలవారీ ఖర్చులు రూ.30,000 అనుకుందాం. ఏటా 5 శాతం చొప్పున పెరుగుతూ పోతుంటే, మీరు రిటైర్ అయ్యేనాటికి మీ నెలవారీ ఖర్చులు రూ.1.33 లక్షలకు చేరుకోవచ్చు. పర్యవసానంగా రిటైర్ అయిన తొలి ఏడాదిలో మీకు ఖర్చులకు రూ.16 లక్షలు అవసరమవుతాయి. 5 శాతం ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే, మీకు 80 ఏళ్లు వచ్చేవరకు మొత్తం రూ.5.3 కోట్లు అవసరం. కాబట్టి, మీరు దీర్ఘకాలంలో అధిక రిటర్నులు అందించేందుకు అవకాశాలున్న ఈక్విటీలు, ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడం మేలు. ఉదాహరణకు, 30 ఏళ్ల వయసులో ఈక్విటీ ఫండ్‌లో నెలకు రూ.2,000తో సిప్ (క్రమానుగత పెట్టుబడి ప్రణాళిక) ప్రారంభించి, ఏటా ఈ మొత్తాన్ని 10 శాతం చొప్పున పెంచుకుంటూ పోతే, రిటైర్మెంట్ అనంతర అవసరాలను సమకూర్చుకునేందుకు వీలుంటుంది. రిటైర్మెంట్ నాటికి ఫండ్‌లో మీరు మొత్తం రూ.40 లక్షల పెట్టుబడి పెడతారు. మీ పెట్టుబడులపై ఏటేటా 15 శాతం చొప్పున రిటర్నులతో కలిపి మీ ఫండ్ మొత్తం విలువ రిటైర్మెంట్ నాటికి రూ.2.53 కోట్ల వరకు చేరుకోగలదు. రిటైర్మెంట్ అనంతరం, సిప్ నుంచి ఎస్‌డబ్ల్యూపీ (క్రమానుగత ఉపసంహరణ ప్లాన్)కు మారాలి. మీ ఫండ్ నుంచి 20 ఏళ్ల పాటు నెలకు రూ.1.33 లక్షల చొప్పున సొమ్మును విత్‌డ్రా చేసుకుంటూ పోవాలి. విత్‌డ్రా సొమ్మును ఏటా 10 శాతం చొప్పున పెంచుకోవచ్చు. రిటైర్మెంట్ అనంతరం 20 ఏళ్ల పాటూ మీ ఫండ్ ఏటా 15 శాతం చొప్పున పెరిగితే, నెలనెలా డబ్బును ఉపసంహరించుకున్నప్పటికీ, మీకు 80 ఏళ్లు వచ్చేసరికి మీ ఫండ్‌లో రూ.8 కోట్ల వరకు మిగిలి ఉండే అవకాశం ఉంటుంది.

**40 లో..**

ఈ వయసులో మీ నెల ఖర్చులు రూ.40,000 అనుకుందాం. ద్రవ్యోల్బణాన్నీ పరిగణలోకి తీసుకుంటే, రిటైర్మెంట్ అయ్యాక తొలి నెలలో మీకు ఖర్చుల కోసం రూ.1.1 లక్షల వరకు అవసరమవుతాయి. అప్పుడు కూడా ఖర్చులు ఏటేటా 5 శాతం చొప్పున పెరిగాయనుకుంటే, రిటైర్మెంట్ అనంతర రెండు దశాబ్దాలకు (60 ఏళ్ల నుంచి 80 ఏళ్ల వరకు) గాను మొత్తం రూ.4.3 కోట్లు అవసరం. అయితే, రిటైర్మెంట్ ప్రణాళికను 40 ఏళ్లప్పుడు ప్రారంభిస్తున్నందున మీ వద్ద ఎక్కువ సమయం ఉండదు. తక్కువ కాలంలో అధిక సంపద సృష్టికి దూకుడుగా పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అలాగని, అధిక రిస్క్ కూడా తీసుకోలేరు. కాబట్టి, మార్కెట్ ఆటుపోట్ల నుంచి కొంత రక్షణ కల్పించే బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్లలో ఎక్కువ మొత్తంలో సిప్ చేయడం మేలు. నెలకు రూ.12,000 చొప్పున, ఏటేటా 10 శాతం పెంచుతూ పోవాలి. మీ ఫండ్ పెట్టుబడులపై ఏటేటా 12 శాతం రిటర్నులు లభించగలిగితే, రిటైర్మెంట్ అనంతర ఆర్థిక అవసరాలను తీర్చుకోగలిగే వీలుంటుంది. మీరు రిటైర్ అయ్యే నాటికి మీ మొత్తం పెట్టుబడి రూ.82.5 లక్షలకు చేరుతుంది. ఏటేటా 12 శాతం రిటర్నులతో కలిపి మీ ఫండ్ మొత్తం విలువ రూ.2.24 కోట్లకు చేరుకుంది. రిటైర్మెంట్ అనంతరం సిప్ నుంచి ఎస్‌డబ్ల్యూపీకి మారడం ద్వారా మీకు నెలవారీగా అవసరమయ్యే రూ.1.1 లక్షల ఖర్చును సమకూర్చుకోవచ్చు. నెలవారీ విత్‌డ్రా సొమ్మును ఏటా 10 శాతం పెంచుకుంటూ పోయినా, 80 ఏళ్లు వచ్చేవరకూ మీ ఆర్థిక అవసరాలను తీర్చుకోగలుగుతారు.

**50 లో..**

నడి వయసులో రిటైర్మెంట్ ప్లానింగ్ అంటే చాలా ఆలస్యమైనట్టే. అయినా, సాధ్యమే. భారీ మొత్తాల్లో రిస్క్ తక్కువగా ఉంటే ఆర్థిక పథకాల్లో పెట్టుబడిగా పెట్టడం ద్వారా రిటైర్మెంట్ కార్పసను ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ వయసులో మీ నెలవారీ ఖర్చు రూ.50,000 అనుకుంటే, ఖర్చులు ఏటేటా 5 శాతం పెరుగుతున్నాయనుకుంటే, పదవీ విరమణ అనంతరం మొదటి నెలలో ఖర్చులకు రూ.82,000 అవసరం. 60 ఏళ్ల నుంచి 80 ఏళ్ల ప్రయాణం సాఫీగా సాగాలంటే మొత్తం రూ.3.2 కోట్ల నిధులు కావాలి. ఇందుకోసం బ్యాలెన్స్ అడ్వాంటేజ్ ఫండ్‌లో నెలకు రూ.50,000 చొప్పున సిప్ చేయగలిగితే, ఏటా 12 శాతం రిటర్నులు లభించాయనుకుంటే, 60 ఏళ్ల నాటికి మీ ఫండ్ విలువ రూ.1.64 కోట్లకు చేరుకుంటుంది. పదవీ విరమణ అనంతరం సిప్ నుంచి ఎస్‌డబ్ల్యూపీకి మారి మీ నెలవారీ ఖర్చులను ఫండ్ నుంచి విత్‌డ్రా చేసుకోవచ్చు. విత్‌డ్రా సొమ్మును ఏటేటా 10 శాతం చొప్పున పెంచుకుంటూ పోయినా, మీకు 80 ఏళ్లు నిండే నాటికి మీ ఫండ్‌లో ఇంకా రూ.52 లక్షల వరకు మిగిలి ఉండే అవకాశం ఉంది.

## దివ్యాంగుల హామీలను పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

**భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్**



**హుజురాబాద్ మార్చి 30 జనతా న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 30 లక్షల మంది దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ అడుగడుగున తనపై వివక్ష ప్రదర్శిస్తున్నారని భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు దివ్యాంగుల పింఛన్లను వెంటనే రూ.6000 కు పెంచుతామని, ఆర్టీసీలో 100% రాయితీతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, దివ్యాంగులకు ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటు చేస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించి రాజ్యాధికారంలో భాగ్యస్వామ్యం చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపారని గుర్తు చేశారు. తన మేనిఫెస్టో ద్వారా దివ్యాంగులను నమ్మించి ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత మార్గంలో ఉద్యమాలు చేస్తున్న తమపై అక్రమ కేసులు, అరెస్టులు, అక్రమ నిర్బంధాలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని రాజేష్ విమర్శించారు. సీఎంకు తమ బాధలు చెప్పుకునేందుకు హుజూర్నగర్ వెళ్లి వినతి పత్రం సమర్పించాలని భావించిన తమ సంఘం నేతలను అర్ధరాత్రి ముందస్తు అరెస్టుల పేరిట అరెస్టు చేసి వికలాంగుల ఉద్యమాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తీరు మార్చుకొని వెంటనే ఎన్నికల సమయంలో దివ్యాంగుల సమాజానికి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో దివ్యాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించడంతోపాటు రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్రంలో వికలాంగుల పింఛన్లను రూ.6 వేలకు, వితంతువుల వృద్ధుల బీడీ కార్మికులు గీత కార్మికుల పింఛన్లను రూ.4 వేలకు పెంచాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత కెసిఆర్‌దే

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ మార్చి 30 జనతా న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో గడచిన పదేళ్లలో బ్రాహ్మణ పరిషత్ ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘానికి ఎన్నికైన కొత్త కార్యవర్గం కౌశిక్ రెడ్డిని ఆదివారం ఉగాది పర్వతనాన్ని పురస్కరించుకొని మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రాహ్మణ సంఘం కొత్త అధ్యక్షునిగా ఎన్నికైన చెన్నూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి దామెర అనురాగ్, కార్యవర్గాన్ని కౌశిక్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కెసిఆర్ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాడు ప్రతి ఏడాది 100 కోట్ల రూపాయలు బ్రాహ్మణుల సంక్షేమానికి కేటాయించిందని అన్నారు. స్వయం ఉపాధి కోసం రుణాలు అందించిందని, నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు విదేశీ విద్యా పథకాన్ని అమలు చేసిందని, విద్యార్థులకు స్కాలర్షిప్లు అందించిందని, వేద విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టైఫండ్ అందించిందని, వృద్ధులైన వేద పండితులకు ఆర్థిక సహాయం అందించిందని, వేద విద్యకు చేయూత ఇచ్చిందని తెలిపారు. బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు శ్రీధర్ ఆచార్యులు, విశ్వనాథ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లల మధ్య ఉగాది వేడుకలు

**బట్టలు, పండ్లు పంపిణీ చేసిన సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు**



హుజురాబాద్, మార్చి 30 జనతా న్యూస్: హుజురాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రముఖ వ్యాపారవేత్త వర్ధినేని రవీందర్ రావు-లక్ష్మీ దంపతులు ఆదివారం ఉగాది వేడుకలను జమ్మికుంటలోని స్పందన అనాథ శరణాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా 30 మంది అనాథ పిల్లలకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా అనాథ పిల్లలకు మధ్య ఉగాది వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తల్లి తండ్రి కుటుంబ సభ్యులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తున్న చిన్నారులకు మేమున్నామని భరోసా కనిపించేలా ఉగాది పచ్చడి తినిపించి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒంటరి పిల్లలకు భరోసా కల్పించేందుకే తాము వారి మధ్య తెలుగు నూతన సంవత్సరాది వేడుకలు నిర్వహించామని రవీందర్రావు లక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన అనాథ శరణాలయం నిర్వాహకులు, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మనస్ఫూర్తిగా పనిచేస్తేనే సక్సెస్

## రెజ్లర్ ద గ్రేట్ కాలీ



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** ఏ పని చేసిన మనస్ఫూర్తిగా చేయాలని, అప్పుడే సక్సెస్ అవుతారని వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్, రెజ్లర్ ద గ్రేట్ కాలీ అన్నారు. కరీంనగర్ జిల్లా అలుగునూర్ లో రెయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఖాలీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పనిలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎలాంటి పని నైనా కసితో నేర్చుకుని పైకి రావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా, ప్రైవేట్ సెక్టార్లలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అలాగే హెూటల్ మేనేజ్మెంట్లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. దేశ విదేశాల్లో హెూటల్ మేనేజ్మెంట్ కి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. రీల్ లైఫ్ కి, రియల్ లైఫ్ కి చాలా తేడా ఉంటుందని, ప్రతి ఒక్కరు ప్రాక్టికల్ గా పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు కష్టపడి పైకి రావాలని, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. హెూటల్ మేనేజ్మెంట్ పూర్తిచేసుకుని ఉన్నవారికి తాను తన హెూటల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఖాలీ భరోసా ఇచ్చారు. తిమ్మాపూర్, కరీంనగర్ ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ నారాదాసు లక్ష్మణరావు హెూటల్ మేనేజ్మెంట్ కళాశాల రేయన్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ కాలేజ్ చైర్మన్ గడ్డం మహేందర్, ప్రిన్సిపాల్ భూంపల్లి అనూష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండలానికి వ్యవసాయ కళాశాల

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు**



జనత న్యూస్ బెజ్జంకి : మండలానికి అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల మంజూరైనందున, మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి, కళాశాల మంజూరు కి సహకరించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ధన్యవాదాలు తెలుపుతూ, ఉగాది సంబరాలు జరుపుకున్నట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ పులి సంతోష్ గౌడ్, నాయకులు బైర సంతోష్, పర్ష సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుకోండి చూద్దాం అంటూ సవాలు విసురుతున్న దొంగ







### బేగంపేటలో వరస దొంగతనాలు.

### పాఠశాల ఆవరణ మద్యం సీసాలు, సిగరెట్ ముక్కలతో అపవిత్రం.

జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల కొంత కాలం నుండి వరుస దొంగతనాలు జరుగుతున్నాయి, ట్రాక్టర్ల బ్యాటరీలతో పాటు, వివిధ వాహనాల బ్యాటరీలు వరుసగా దొంగలించబడుతున్నాయి అన్న సమాచారం సోషల్ మీడియా మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతుంది. అయినప్పటికీ ఆ దొంగ తన పనితనానికి పదును పెడుతున్న అన్నట్లు జంకు బొంకు లేకుండా గ్రామ ప్రజలకు పోలీస్ సిబ్బందికి పట్టుకోండి చూద్దాం అన్నట్లు సవాలు విసురుతూ , ఏకంగా స్థానిక సంగమేశ్వర క్షేత్రమైన ఆనందయ్య మఠంలో సౌండ్ బాక్స్ లకు సంబంధించిన ఆంప్లి ఫైర్ తస్కరణకు గురైంది. గ్రామంలో సిసి కెమెరాల పర్యవేక్షణలోపించడంతో, గ్రామంలో ఇలాంటి సంఘటన జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల కాలంలో గ్రామస్తుని దర్వాజాలను నిప్పుతో కాల్చిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. గ్రామంలో యువత విచ్చలవిడిగా పెట్రేగిపోతు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తూ, అనేక గొడవలు సృష్టిస్తున్నట్లు, పవిత్ర స్థలమైన పాఠశాలలో మద్యం సీసాలు పగలగొడుతూ నానా హంగామా చేస్తున్నట్లు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ సిబ్బంది బేగంపేట గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పత్రికా ముఖంగా వేడుకుంటున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా విశ్వ వసు నామ సంవత్సర వేడుకలు



**కరీంనగర్, జనతా న్యూస్:** తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు చాలా ప్రత్యేకత ఉన్నదని మరియు ఈ పండుగను చాలా శోభయమానంగా, వేడుకగా కుటుంబ సభ్యులతో జరుపుకోవడం ఒక గొప్ప సాంప్రదాయమని అని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి గ స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో గల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు భగవంతుని ప్రార్థించారు. ముఖ్యంగా వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. గొప్ప విశిష్టత మరియు ప్రత్యేకత కలిగినటువంటి ఈ పండుగ జీవితాల్లో నూతన వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిబ్బంది మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అందుబాటులో వ్యవసాయ విద్య

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాదం స్వామి తేజ**



జనత న్యూస్ బెజ్జంకి : మండలానికి రెసిడెన్షియల్ వ్యవసాయ కళాశాల మంజూరు కి సహకరించిన స్థానిక మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లకు, మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గాదం స్వామి తేజ యాదవ్ ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు వ్యవసాయ విద్య ఈ కళాశాల మంజూరుతో అందుబాటులోకి వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. మానకొండూర్ అభివృద్ధితోపాటు, బెజ్జంకి మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ఎమ్మెల్యే కు, మండల నాయకులకు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ముస్లింలకు రమేష్ అన్న కానుక



తిమ్మాపూర్, జనతా న్యూస్ : రంజాన్ పండుగ సందర్భంగా నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ముస్లింలకు కానుకను అందించారు. నుస్తులాపూర్ లోని ముస్లిం మహిళలకు చీరలను, నిత్యవసర సరుకులను అందించారు. రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రావుల రమేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లుగా ముస్లింలకు రంజాన్ తోఫాను అందించి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు గుర్తింపును ఇచ్చి, ముఖ్య పండుగలకు కానుకలను సైతం అందించి గుర్తింపును ఇచ్చిందన్నారు. రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు కానుకను ఇవ్వడం లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన నుస్తులాపూర్ ముస్లింలకు తాను కానుకను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నూనె సురేష్, వంగల శ్రీనివాసరెడ్డి, అనిల్, దాడి మొండయ్య, గట్టయ్య, వంగల సంజీవరెడ్డి, ఇనుకొండ రాజిరెడ్డి, ఎన్నం బాల్ రెడ్డి, వంగల పెద్ద శ్రీనివాస్ రెడ్డి దొంత రమేష్ పురం బాబు రమేష్ కనకయ్య రాజయ్య, ముస్లింలు అజ్జు భాయ్, అఫ్రోజ్ మోయిన్ ,ఖాసీం, రఫీ, అఖిల్ పాషా, అస్లాం, అజమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు...



కరీంనగర్, జనతా న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్,సేవా భారతి కరీంనగర్ పట్టణం సీతారాంపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆరేపల్లి ఉప బస్తి లో శ్రీ రాజరాజేశ్వర కాలనీ లో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో పంచాంగ శ్రవణం , కాషాయ ధ్వజాలు , ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం లో బస్తీ పెద్దమనిషి కోట బుజ్జన్న, విభాగ్ సహ్ వ్యవస్థ ప్రముఖ్ దవులూరి మురళీధర్ జీ,నగర వ్యవస్థ ప్రముఖ్, పాదం రమేష్ జీ , నగర సేవా ప్రముఖ్, మీయపురం రామకృష్ణ జీ, మండల తిన్ సేవ ప్రముఖ్, గుర్రం వెంకటేష్ జీ, మండల తిన్ శరీరక్ ప్రముఖ్, అది సందీప్ జీ, బారి జితేందర్ జీ, తదితరులుపాల్గొన్నారు.

# క్షయను జయిద్దాం

**క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి.**



మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది.

ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.

సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.

అవాంఛనీయంగా బరువు తగ్గడం.

ఆకలి మందగించడం.

ఆయాసం, నీరసించిపోవడం.

దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.

ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**

క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి.


ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.

# వచ్చే ఏడాది 6.5%వృద్ధి ఎర్నెస్ట్ అండ్ యంగ్ అంచనా

**న్యూఢిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే 2025-26 ఆర్థిక సంవత్సరంలో 6.5శ వృద్ధిని సాధించవచ్చని ఎర్నెస్ట్ అండ్ యంగ్ (ఈవై) అంచనా వేసింది. మానవ వనరుల అభివృద్ధికి సహాయపడే ఆర్థిక వ్యూహాలను అనుసరించడంతో పాటు వివేకవంతమైన విత్త నిర్వహణ విధానాలు దీర్ఘకాలిక వృద్ధికి దోహదపడతాయని తాజా నివేదికలో తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో వాస్తవిక వృద్ధిరేటు 6.4శ ఉండవచ్చని కూడా అంచనా వేసింది. వికసిత్ భారత్ దిశగా దేశం సాగించే పయనానికి మద్దతు ఇచ్చేలా విత్త విధానాన్ని అనుసంధానించవలసి ఉంటుందని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎన్ఎసఓ అంచనా వేసిన విధంగా 6.5శ వార్షిక వృద్ధిని సాధించాలంటే మార్చితో ముగియనున్న నాలుగో త్రైమాసికంలో 7.6% వృద్ధిని సాధించాల్సి ఉంటుందని పేర్కొంది. అయితే ఇంత భారీ వృద్ధి ఇటీవల సంవత్సరాల్లో సాధ్యం కాలేదని తేల్చి చెప్పింది. ఇందుకు ప్రైవేట్ వినియోగ వ్యయం 9.9% అవసరమని కూడా పేర్కొంది. దీనికి బదులుగా పెట్టుబడి వ్యయాలు పెంచేందుకు కృషి చేయడం మంచిదని పేర్కొంది. దేశంలో పెరుగుతున్న యువజనాభాను పరిగణనలోకి తీసుకుంటే 2048 నాటికి విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని జీడీపీలో 6.5 శాతానికి పెంచాలని కూడా సూచించింది. ప్రస్తుతం ఈ వ్యయం 4.6శ ఉంది. అలాగే ఆరోగ్యంపై ప్రభుత్వ వ్యయాలను 1.1% నుంచి 3.8 శాతానికి పెంచాల్సి ఉంటుందని తెలిపింది.**



# జింక్ లోపం.. ఆరోగ్యానికి శాపం




రోగ నిరోధక శక్తి, ఆరోగ్యకరమైన జీవక్రియలు, గాయాలు మానడం, శరీర ఆరోగ్యానికి దోహదపడే మినరల్స్‌లో జింక్ ప్రధానమైంది. చాలామందికి తమలో జింక్ లోపం ఉన్నదనే సంగతి తెలియదు. దీన్ని పసిగట్టడానికి కొన్ని లక్షణాలను గమనించాలి.

తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లు బాధిస్తున్నాయంటే జింక్ లోపం కావచ్చు. తెల్ల రక్తకణాల పనితీరును మెరుగుపరచడం ద్వారా శరీర రోగ నిరోధక శక్తిని జింక్ బలోపేతం చేస్తుంది. ఇది లోపిస్తే జబ్బుపడే అవకాశాలు ఎక్కువ.

శరీరంలో కండరాలు, కణాల పెరుగుదలకు జింక్ అత్యవసరం. ఒకవేళ మీకు గాయాలు నెమ్మదిగా మానుతుంటే జింక్ లోపం వల్లేమో అని అనుమానించాలి. జింక్ స్థాయులు తక్కువగా ఉంటే శరీరంలో కొలాజెన్ అంతగా ఏర్పడదు. దీంతో చర్మం పూడుకుపోవడం ఆలస్యం అవుతుంది. గాయాలు మానడం మందగిస్తుంది.

రుచి, వాసన గ్రాహకాలు సక్రమంగా పనిచేయడానికి జింక్ కీలకం. ఇది లోపిస్తే రుచి, వాసన గ్రాహకాలు స్పందించడం తగ్గుతుంది. తిండి రుచించడం లేదంటే జింక్ తక్కువగా ఉందనడానికి సంకేతం కావచ్చు. మాడుపై జుట్టు కుదుళ్ల ఆరోగ్యానికి జింక్ అండగా నిలుస్తుంది. దీని లోపం వల్ల వెంట్రుకల నిర్మాణం బలహీనపడుతుంది. జుట్టు రాలడం, పల్చబడటానికి దారితీస్తుంది. మామూలు కంటే ఎక్కువగా జుట్టు రాలిపోతుంటే భోజనంలో జింక్ అధికంగా లభించే పదార్థాలను చేర్చుకోవాలి.

జింక్ లోపం వల్ల మొటిమలు, దద్దుర్లు లాంటి చర్మ సమస్యలు తలెత్తుతాయి. చర్మంలో ఇన్‌ఫ్లమేషన్, తైలం ఉత్పత్తిని జింక్ నియంత్రిస్తుంది. తగినంతగా అందకపోతే చర్మం మంటగా అనిపిస్తుంది. ఇన్ఫెక్షన్లు బాధిస్తాయి. గోళ్లపై తెల్లమచ్చలు జింక్ లోపానికి సంకేతాలు. కణాల ఉత్పత్తిలో జింక్ ప్రధానపాత్ర పోషిస్తుంది. తగినంతగా అందకపోతే గోళ్లు బలహీనపడతాయి. పాలిపోతాయి. పెరుగుదల నెమ్మదిస్తుంది. గోళ్లు తేలిగ్గా విరిగిపోతుంటే జింక్ తీసుకోవడం పెరగాలని అర్థం.

మన రుచి, జీర్ణక్రియ, జీవక్రియల సామర్థ్యాలను జింక్ ప్రభావితం చేస్తుంది. ఇది లోపించినప్పుడు ఆకలి తగ్గుతుంది. కాలక్రమంలో అవాంఛనీయ బరువు తగ్గుదల, అలసట, పోషక లోపాలకు దారితీస్తుంది. ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.

శరీరంలో తగినన్ని జింక్ నిల్వలు ఉంటేనే మెదడు సరిగ్గా పనిచేస్తుంది. లోపిస్తే బైర్లు కమ్మినట్టు ఉంటుంది. ఏకాగ్రత కుదరదు. జ్ఞాపకశక్తి సమస్యలు వస్తాయి. న్యూరో ట్రాన్స్‌మిటర్ పనితీరులో జింక్ పాత్ర కూడా ఉంటుంది. తగ్గితే మెదడు పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుంది.

మెదడులో రసాయనాలైన సెరటోనిన్, డోపమైన్‌లను సమతూకంలో ఉంచటానికి జింక్ ఆవశ్యకం. తగ్గితే ఆందోళన, అసహనం, కుంగుబాటు తలెత్తవచ్చు. మూడ్‌లో తేడాలు అనిపించడం, విచారంగా ఉండటం, ఒత్తిడి ఎదుర్కోవడం తెలియకుండా ఉంటే జింక్ అవసరమని తెలుసుకోవాలి.

పొట్టలో లైనింగ్ సరిగ్గా ఉండటానికి, ఎంజైములు విడుదల కావడానికి జింక్ దోహదపడుతుంది. ఇది లోపిస్తే కడుపుబ్బరం, విరేచనాలు, ఇరిటేబుల్ బోవెల్ లక్షణాలు తలెత్తుతాయి. పోషకాలు శరీరానికి అందాలంటే జింక్ అత్యవసరం. తగ్గితే జీర్ణక్రియ సాఫీగా జరగదు. పొట్టలో బ్యాక్టీరియా సమతూకం కూడా దెబ్బతింటుంది.

ఇవీ జింక్ వనరులు

గుమ్మడి గింజలు, నువ్వులు, శనగలు, పప్పుధాన్యాలు (లెంటిల్స్), బాదం, కాజు లాంటి గింజల్లో జింక్ పుష్కలంగా దొరుకుతుంది. మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు, గుడ్లు, ఆయిస్టర్స్ లాంటి సముద్ర ఆహారం కూడా జింక్ గనులు. చీజ్, యోగర్ట్ లాంటి పాల పదార్థాల్లోనూ జింక్ ఉంటుంది. ముతక ధాన్యాలు, పాలకూర నుంచి మొక్కల ఆధారిత జింక్ లభిస్తుంది. ఆహారంతో కలిపి విటమిన్ సి కూడా తీసుకుంటే జింక్ బాగా వంటబడుతుంది.

# తక్కువ పెట్టుబడితో భారీ లాభాలిచ్చే బిజినెస్..

**ఇంటర్నెట్ డెస్క్:** డబ్బు సంపాదించాలంటే వ్యాపారానికి మించిన మార్గం లేదు. అయితే, ఇది ఎన్నో సవాళ్లతో కూడుకున్న ప్రయాణం. కాబట్టి, వ్యాపారంలోకి దిగేముందు సరైన ప్రణాళిక వేసుకోవాలి. వ్యాపారంలో విజయానికి సరైన ప్రణాళిక, మార్కెట్‌పై అవగాహన అత్యంత ముఖ్యం. వ్యాపారంలో లాభానష్టాలకు ఉన్న అవకాశాలపై అవగాహన పెంచుకోవాలి. ఇందుకోసం నిపుణులు సాయం కూడా తీసుకోవాలి. నష్టభయం లేకుండా ఉండేందుకు తక్కువపెట్టుబడి అవసరమయ్యే వ్యాపారం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**ది బెస్ట్ బిజినెస్ ఐడియా..**

హస్తకళ ఉత్పత్తుల విక్రయంతో తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు కళ్ల చూడొచ్చనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే, ఏ ఉత్పత్తిని మార్కెట్ చేయదలుచుకున్నారో ముందుగా నిర్ణయించుకోవాలి. చక్కటి ప్రణాళిక సిద్ధం చేయాలి. ఇలాంటి ఉత్పత్తులను విక్రయించిన అనుభవజ్ఞుల సూచన తీసుకోవాలి.

నేటి జమానా అంతా ఆన్‌లైన్‌లోనే ఉంది. కొత్త ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు ఎన్నో డిజిటల్ వేదికలు అందుబాటులో ఉన్నాయి. ఇండియా మార్ట్ ఇందులో ముఖ్యమైనది. వ్యాపారులు ఇందులో ఉచితంగానే రిజిస్టర్ చేసుకోవచ్చు.

**ఇది ఎవరికి తగినదంటే..**

కాలేజీ విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు, గృహిణులకు హస్తకళలు అత్యంత అనుకూలమైనదని అనుభవజ్ఞులు చెబుతున్నారు. ముడిసరుకులకు పెద్దగా షాపింగ్ చేయాల్సిన అవసరం కూడా ఉండదు. అన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. ఓ డిజైన్‌ను ఎంచుకున్నాక దాన్ని తయారు చేసి నమూనాను సిద్ధం చేసుకుని దాని ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకోవాలి. ఆన్‌లైన్‌లో వచ్చిన రెస్పాన్స్‌ను బట్టి మార్పులు చేర్పులు చేసుకుని మార్కెట్‌లోకి విడుదల చేయాలి. చెయిన్లు, బ్యాంగిల్స్, చెవి పోగులు, బొమ్మలు, ఫర్నీచర్ వంటివాటిని సిద్ధం చేసి మార్కెట్ చేసుకోవచ్చు. వీటిని ఎలా తయారు చేయాలనేదానిపై శిక్షణ ఇచ్చే సంస్థలు అనేకం అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మంచి లాభాలు కళ్లచూడొచ్చని నిపుణులు చెబుతున్నారు.



# హైదరాబాద్ వరుస పరాజయాలు

## డుప్లెసి మెరుపు హాఫ్ సెంచరీ... ఏడు వికెట్లతో ఢిల్లీ ఘన విజయం

**ఈసారి అలవోకగా మూడు వందల పరుగులు చేసే జట్టుగా క్రికెట్ పండితుల అంచనాల మధ్య ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ భీకరంగా ఆడింది..కానీ తర్వాత లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్ సన్‌రైజింగ్‌ను అడ్డుకున్నాయి..ఆరంభ మ్యాచ్‌లో హద్దులు లేకుండా చెలరేగిన హైదరాబాద్ బ్యాటర్లకు లఖ్‌నవూ, ఢిల్లీ బౌలర్లు ముకుతాడు వేశారు..దాంతో రెండు వరుస పరాజయాలతో హైదరాబాద్ బ్యాటింగ్ డొల్లతనం బయటపడింది.**






విశాఖపట్నం: రెండో సొంత మైదానం వైజాగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతంగా ఆడింది. తొలి మ్యాచ్‌లో ఓటమి అంచులనుంచి విజయం అందుకొని భళా అనిపించిన ఢిల్లీ, అదే జోరులో..అరవీర భయంకర బ్యాటింగ్ లైన్‌పతో ప్రత్యర్థి జట్ల గుండెల్లో గుబులు రేపుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను నేలకు దించింది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఏడు వికెట్లతో హైదరాబాద్‌ను చిత్తు చేసింది. వరుసగా రెండు విజయాలతో పాయింట్ల పట్టికలో క్యాపిటల్స్ రెండో స్థానానికి దూసుకొచ్చింది. తొలుత సన్‌రైజర్స్ 18.4 ఓవర్లలో 163 పరుగులకే కుప్పకూలింది. అనికేత్ వర్మ (41 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 74) హాఫ్ సెంచరీతో చెలరేగగా, క్లాసెన్ (32), హెడ్ (22) రాణించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్టార్క్ (5/35) టీ20 కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్‌తో హైదరాబాద్ వెన్ను విరిచాడు. స్వల్ప ఛేదనను ఢిల్లీ 16 ఓవర్లలో 166/3 స్కోరుతో ముగించింది. డుప్లెసి (27 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) మెరుపు అర్ధ శతకం చేయగా, మెక్‌గర్క్ (38), అభిషేక్ పోరెల్ (34 నాటౌట్) సత్తా చాటారు. లెగ్గీ జీషన్ అన్సారీ (3/42) మూడు వికెట్లు తీశాడు.

**అనికేత్ తప్ప అంతా ఫ్లాప్..:**

క్రీజులో అడుగుపెట్టిందే తడవుగా భారీ షాట్లతో విరుచుకు పడాలనే ఆలోచన హైదరాబాద్ కొంపముంచింది. అదేసమయంలో..బ్యాటింగ్ అనుకూలించిన పిచ్‌పై తెలివిగా ఆడిన అనికేత్ వర్మ..ఢిల్లీ బౌలర్ల భరతం పట్టాడు. అనికేత్ పుణ్యాన సన్‌రైజర్స్‌కు ఆ స్కోరైనా సాధ్యమైంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్‌ను పేసర్ స్టార్క్ వణికించాడు. లేని సింగిల్ కోసం అభిషేక్‌ను పిలిచిన హెడ్ అతడి రనౌట్‌కు కారణమవడంతో మొదటి ఓవర్లోనే హైదరాబాద్ వికెట్ చేజార్చుకుంది. ఇక.. తన రెండో ఓవర్లో ఇషాన్ కిషన్ (2), నితీశ్ (0)లను పెవిలియన్ చేర్చిన స్టార్క్ సన్‌రైజర్స్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. కొద్దిసేపటికే హెడ్‌ను కూడా స్టార్క్ క్యాచవుట్ చేయడంతో పవర్ ప్లేలో హైదరాబాద్ 58/4తో తీవ్ర ఇక్కట్లలో పడింది. ఈ దశలో అనికేత్, క్లాసెన్ ఐదో వికెట్‌కు 42 బంతుల్లో 77 పరుగులు జోడించి పరిస్థితి చక్కదిద్దారు. ముఖ్యంగా ఢిల్లీ స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకున్న అనికేత్ భారీ షాట్లతో అలరించాడు. క్లాసెన్ దూకుడుకు మోహిత్ చెక్ పెట్టగా, అభినవ్ (4), కమిన్స్ (2)లను పెవిలియన్ చేర్చిన కుల్దీప్ ఆపై అనికేత్‌నూ అవుట్ చేశాడు.

**ఢిల్లీ అలవోకగా..:**

స్వల్ప లక్ష్యాన్ని ఢిల్లీ ఆడుతు..పాడుతు ఛేదించింది. ఓపెనర్లు డుప్లెసి, మెక్‌గర్క్ ఆరంభం నుంచే హైదరాబాద్ బౌలర్లపై ఎదురు దాడికి దిగారు. తొలి వికెట్‌కు 55 బంతుల్లోనే 81 పరుగులు జత చేశారు. స్పిన్నర్ జీషన్ ఒకే ఓవర్లో డుప్లెసి, మెక్‌గర్క్‌ను ఆపై కేఎల్ రాహుల్ (15)ను అవుట్ చేశాడు. కానీ స్టబ్స్ (21 నాటౌట్) జతగా అభిషేక్ పోరెల్ జట్టును విజయ తీరాలకు చేర్చాడు.

**స్కోరుబోర్డు**

సన్‌రైజర్స్: అభిషేక్ (రనౌట్) 1, హెడ్ (సి) రాహుల్ (బి) స్టార్క్ 22, ఇషాన్ (సి) స్టబ్స్ (బి) స్టార్క్ 2, నితీశ్ (సి) అక్షర్ (బి) స్టార్క్ 0, అనికేత్ (సి) మెక్‌గర్క్ (బి) కుల్దీప్ 74, క్లాసెన్ (సి) నిగమ్ (బి) మోహిత్ 32, అభినవ్ (సి) డుప్లెసి (బి) కుల్దీప్ 4, కమిన్స్ (సి) మెక్‌గర్క్ (బి) కుల్దీప్ 2, ముల్డర్ (సి) డుప్లెసి (బి) స్టార్క్ 9, హర్షల్ (సి) అక్షర్ (బి) స్టార్క్ 5, షమి (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 18.4 ఓవర్లలో 163 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-11, 2-20, 3-25, 4-37, 5-114, 6-119, 7-123, 8-148, 9-162, 10-163బీ బౌలింగ్: స్టార్క్ 3.4-0-35-5, ముకేశ్ 2-0-17-0, అక్షర్ పటేల్ 4-0-43-0, విప్రాజ్ నిగమ్ 2-0-21-0, మోహిత్ 3-0-25-1, కుల్దీప్ 4-0-22-3.

ఢిల్లీ: ఫ్రేజర్ మెక్‌గర్క్ (సి అండ్ బి) జీషన్ 38, డుప్లెసి (సి) ముల్డర్ (బి) జీషన్ 50, అభిషేక్ పోరెల్ (నాటౌట్) 34, కేఎల్ రాహుల్ (బి) జీషన్ 15, స్టబ్స్ (నాటౌట్) 21, ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 16 ఓవర్లలో 166/3బీ వికెట్ల పతనం: 1-81, 2-96, 3-115బీ బౌలింగ్: షమి 3-0-31-0, అభిషేక్ శర్మ 3-0-27-0, కమిన్స్ 2-0-27-0, హర్షల్ 3-0-17-0, జీషన్ అన్సారీ 4-0-42-3, ముల్డర్ 1-0-16-0.

# హైదరాబాద్‌ను వదిలివెళ్తాం : సన్‌రైజర్స్

హైదరాబాద్ : అదనపు కాంప్లిమెంటరీ పాసుల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను బెదిరిస్తున్నదని, ఈ విషయంలో బీసీసీఐ తక్షణమే జోక్యం చేసుకోకుంటే తాము హైదరాబాద్‌ను వదిలివెళ్తామని సన్‌రైజర్స్ విడుదల చేసిన ఈ-మెయిల్ తీవ్ర దుమారం రేపుతోంది. ఈ విషయంపై హెచ్‌సీఏ స్పందించింది. అసలు తమకు ఎస్‌ఆర్‌హెచ్ నుంచి ఎలాంటి ఈ-మెయిల్ రాలేదని ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. కార్పొరేట్ బాక్సుల టికెట్ల విషయంలో మొదలైన రగడపై అటు ఎస్‌ఆర్‌హెచ్, ఇటు హెచ్‌సీఏ ఢీ అంటే ఢీ అనుకుంటున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలోని మొత్తం సీటింగ్ కెపాసిటీలో 10 శాతం (3,900 సీట్లు) హెచ్‌సీఏకు సన్‌రైజర్స్ ఇవ్వాల్సి ఉంది. కాగా ప్రధానంగా స్టేడియం దక్షిణ భాగంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్-12ఏ బాక్సులో కాంప్లిమెంటరీ పాసుల దగ్గరే ఇరువర్గాలు ఏకాభిప్రాయం కుదరడం లేదని వినికిడి. అసలు హెచ్‌సీఏకు ఇచ్చేవి కాకుండా ఎస్‌ఆర్‌హెచ్ ఎన్ని టికెట్లను ముద్రిస్తుంది? ఎన్నింటిని అమ్మకానికి పెడుతుంది? అనేదానిపైనా లెక్కాపత్రం లేదని తెలుస్తోంది. అదీగాక మ్యాచ్ టికెట్ ధరలనూ డిమాండ్ బట్టి ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో విధంగా నిర్ణయించడం, అటు హెచ్‌సీఏ, ఇటు ఎస్‌ఆర్‌హెచ్ సోషల్ మీడియా ఖాతాల్లోనూ టికెట్ ధరలపై సమాచారం లేకపోవడం సోషల్ మీడియాలో అభిమానులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నది. కొన్ని స్టాండ్లలో సామర్థ్యానికి మించి టికెట్లను విక్రయిస్తున్నారని, దీంతో టికెట్లు కొనుగోలు చేసి లోపలికి వెళ్లినవారికి అక్కడ వేరే వాళ్లు ఉండటంతో నిలబడి మ్యాచ్ చూడాల్సి వస్తుందని ఎస్‌ఆర్‌హెచ్‌పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తంగా హెచ్‌సీఏ-ఎస్‌ఆర్‌హెచ్ మధ్య మొదలైన కాంప్లిమెంటరీ పాసుల వివాదం ఎటు దారితీస్తుందనేది చర్చనీయాంశమైంది.

# చెన్నై వరుసగా రెండో ఓటమి



గువాహటి: ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన పోరులో రాజస్థాన్ రాయల్స్ పట్టు వదల్లేదు. నితీశ్ రాణా (36 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 81) అదిరే ఆటకు.. స్పిన్నర్ వనిందు హసరంగ (4/35) మ్యాజిక్ బంతులు తోడవ్వడంతో ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ 6 పరుగుల తేడాతో గట్టెక్కింది. దీంతో ఆడిన మూడో మ్యాచ్‌లో రాజస్థాన్ బోణీ చేయగా.. చెన్నైకిది వరుసగా రెండో ఓటమి. ముందుగా రాజస్థాన్ 20 ఓవర్లలో 182/9 స్కోరు చేసింది. రియాన్ పరాగ్ (28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 37) రాణించాడు. నూర్, పథిరన, ఖలీల్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో చెన్నై 20 ఓవర్లలో 176/6 స్కోరుకే పరిమితమైంది. ఫామ్‌లో ఉన్న రచిన్ డకౌట్ కాగా, కెప్టెన్ రుతురాజ్ (63) ఆదుకునే ప్రయత్నం చేశాడు. మరో ఓపెనర్ రాహుల్ త్రిపాఠి (23)తో కలిసి రుతురాజ్ రెండో వికెట్‌కు 46 రన్స్ జోడించాడు. శివమ్ దూబే (18), విజయ్ శంకర్ (9) విఫలంకాగా కీలక సమయంలో రుతురాజ్‌ను హసరంగ దెబ్బతీశాడు. ఈ దశలో జడేజా (32 నాటౌట్)-ధోనీ (16) గెలిపించే ప్రయత్నం చేశారు. అయితే ఆఖరి ఓవర్లో విజయానికి 20 రన్స్ అవసరమవగా.. తొలి బంతికే ధోనీ అవుటవడంతో చెన్నై ఆశలు వదులుకుంది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రాణా నిలిచాడు.

**నితీశ్ రాణాదే జోరు:**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఇన్నింగ్స్‌లో వన్‌డౌన్ బ్యాటర్ నితీశ్ రాణా తుఫాన్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. పేస్, స్పిన్ ఏదైనా బంతి బౌండరీ ఆవలే అన్నట్టుగా అతడి ఆటతీరు సాగింది. తను క్రీజులో ఉన్నంతసేపు 200 స్కోరు కూడా సులువే అనిపించింది. అయితే సరైన సమయంలో పుంజుకున్న చెన్నై బౌలర్లు డెత్ ఓవర్లలో కట్టడి చేశారు. కెప్టెన్ పరాగ్ సైతం వేగంగా ఆడే ప్రయత్నం చేయగా మిగతా బ్యాటర్లు పెద్దగా సహకరించలేదు. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ జైస్వాల్ (4)ను పేసర్ ఖలీల్ అవుట్ చేశాడు. ఆ తర్వాత శాంసన్ (20)తో కలిసి రాణా రెండో వికెట్‌కు 42 బంతుల్లోనే 82 రన్స్ జత చేశాడు. ఒవర్టన్‌ను లక్ష్యంగా చేసుకుని నాలుగో ఓవర్‌లో 4,4,6తో 16 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనే అశ్విన్‌ను బాదేస్తూ వరుసగా 6,6,4తో అదుర్స్ అనిపించాడు. ఇక ఖలీల్ ఓవర్‌లో 4,4,6 సాధించడంతో పవర్‌ప్లేలో జట్టు స్కోరు 79/1తో నిలిచింది. రాణా కూడా 21 బంతుల్లోనే ఫిఫ్టీని పూర్తి చేశాడు. అయితే చెన్నై తరుపుముక్క స్పిన్నర్ నూర్ తన తొలి ఓవర్‌లోనే శాంసన్‌ను అవుట్ చేసి రిలీఫ్‌నిచ్చాడు. ఆర్‌ఆర్ స్కోరు 11వ ఓవర్‌లోనే వంద దాటింది. మరోవైపు రాణా అశ్విన్ ఓవర్‌లో వరుసగా 6,4 బాది వెంటనే అవుటవడంతో మూడో వికెట్‌కు పరాగ్‌తో 38 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత సీఎస్‌కే బౌలర్లు ఆధిపత్యం చూపి వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ పరుగులను కట్టడి చేశారు. పరాగ్ ఉన్న కాసేపు బ్యాట్ ఝుళిపించినా పథిరన యార్కర్‌కు బౌల్డ్ కాగా, హెట్‌మయెర్ (19) భారీ షాట్లు ఆడలేకపోయాడు.

**స్కోరుబోర్డు**

రాజస్థాన్: జైస్వాల్ (సి) అశ్విన్ (బి) ఖలీల్ 4, శాంసన్ (సి) రచిన్ (బి) నూర్ 20, నితీశ్ రాణా (స్టంప్డ్) ధోనీ (బి) అశ్విన్ 81, పరాగ్ (బి) పథిరన 37, జురెల్ (సి) పథిరన (బి) నూర్ 3, హసరంగ (సి) శంకర్ (బి) జడేజా 4, హెట్‌మయెర్ (సి) అశ్విన్ (బి) పథిరన 19, ఆర్చర్ (సి) రుతురాజ్ (బి) ఖలీల్ 0, కార్తికేయ (రనౌట్) 1, తీక్షణ (నాటౌట్) 2, తుషార్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 20 ఓవర్లలో 182/9బీ వికెట్ల పతనం: 1-4, 2-86, 3-124, 4-134, 5-140, 6-166, 7-174, 8-175, 9-176బీ బౌలింగ్: ఖలీల్ 4-0-38-2, ఒవర్టన్ 2-0-30-0, అశ్విన్ 4-0-46-1, నూర్ అహ్మద్ 4-0-28-2, పథిరన 4-0-28-2, జడేజా 2-0-10-1.

చెన్నై: రచిన్ (సి) జురెల్ (బి) ఆర్చర్ 0, రాహుల్ త్రిపాఠి (సి) హెట్‌మయెర్ (బి) హసరంగ 23, రుతురాజ్ (సి) జైస్వాల్ (బి) హసరంగ 63, శివమ్ దూబే (సి) పరాగ్ (బి) హసరంగ 18, విజయ్ శంకర్ (బి) హసరంగ 9, జడేజా (నాటౌట్) 32, ధోనీ (సి) హెట్‌మయెర్ (బి) సందీప్ 16, ఒవర్టన్ (నాటౌట్) 11, ఎక్స్‌ట్రాలు: 4బీ మొత్తం: 20 ఓవర్లలో 176/6బీ వికెట్ల పతనం: 1-0, 2-46, 3-72, 4-92, 5-129, 6-164బీ బౌలింగ్: ఆర్చర్ 3-1-13-1, తుషార్ 4-0-45-0, సందీప్ 4-0-42-1, తీక్షణ 4-0-30-0, కార్తికేయ 1-0-10-0.

# వార్న్ మృతిలో కొత్త కోణం!

### ఘటనాస్థలంలో లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఔషధ బాటిల్ లభ్యం

### అంతర్జాతీయ మీడియా కథనం




లండన్: ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ మృతిపై కొత్త కోణం వెలుగు చూసింది. వార్న్.. 2022, మార్చి 4న థాయ్‌లాండ్‌లోని ఓ ద్వీపంలో గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే వార్న్ చనిపోయాక అతడు బస చేసిన విల్లా నుంచి ఓ వస్తువును తొలగించినట్టుగా అంతర్జాతీయ పత్రిక 'డెయిలీ మెయిల్' సంచలన కథనం ప్రచురించింది. లైంగిక సామర్థ్యాన్ని పెంచే ఓ ఔషధ బాటిల్ అక్కడ లభ్యమైందని, అయితే ఆసీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో బాటిల్‌ను అక్కడి నుంచి తీసేసినట్టుగా ఓ సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పినట్టు ఆ పత్రిక పేర్కొంది. వాటిని వార్న్ ఎంత మోతాదులో తీసుకున్నాడో తమకు తెలియదని, కానీ ఆ సమయంలో సున్నితమైన అంశం కావడంతో ఇది బహిర్గతం కాలేదని ఆ పోలీస్ అధికారి అన్నాడని తెలిపింది.

# చిరంజీవి చిత్రానికి శ్రీకారం




అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కుతోన్న చిత్రం ('మెగా 157' – వర్కింగ్ టైటిల్) సెట్స్‌పైకి వెళ్లింది. ఉగాది సందర్భంగా ఆదివారం పూజా కార్యక్రమాలతో చిత్రీకరణ మొదలు పెట్టారు. ముహూర్తపు షాట్‌కు వెంకటేశ్ క్లాప్ ఇచ్చారు. నిర్మాత అల్లు అరవింద్ కెమెరా స్విచ్ఛాన్ చేశారు. కె. రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత దిల్‌రాజు, శిరీష్ స్క్రిప్ట్‌ను మేకర్స్‌కు అందజేశారు. 'విభిన్నమైన వినోదాత్మక చిత్రాలను రూపొందించి విజయాలు అందుకున్న అనిల్ రావిపూడి మంచి కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆద్యంతం వినోద ప్రధానంగా సాగే కుటుంబ కథా చిత్రం ఇది. మనసుకు హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులను అలరిస్తుంది' అని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రాన్ని అర్చన సమర్పణలో షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేన ర్‌పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రం ఘన విజయం సాధించిన నేపథ్యంలో 'మెగా 157'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే వశిష్ఠ దర్శకత్వంలో చిరంజీవి నటించిన 'విశ్వంభర' విడుదలకు సిద్ధమవుతోంది.

# ధర్మం కోసం యుద్ధం



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా చారిత్రక నేపథ్యంలో కాల్పనిక గాథగా తెరకెక్కుతోన్న చిత్రం 'హరిహర వీరమల్లు'. ఇందులో పవన్ కల్యాణ్ పోరాట యోధుడిగా అలరించనున్నారు. ఉగాది సందర్భంగా చిత్రబృందం పవన్ కల్యాణ్ కొత్త లుక్‌ను విడుదల చేసింది. ఎరుపు రంగు దుస్తులు ధరించి, ఓ చేతిలో పిడిబాకు, మరో చేతిలో చిన్న కడియం పట్టుకొని పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్‌లో కనిపించారు. 'ధర్మం కోసం యుద్ధం. హరిహర వీరమల్లు సాహస గాథను చూసేందుకు సిద్ధంగా ఉండండి' అని ఈ సందర్భంగా మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ కథానాయిక. జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఎ. దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం సమర్పిస్తున్నారు. ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. 'హరిహర వీరమల్లు' రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. మే 9న తొలిభాగం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## కోటు జారవిడిచిన జాన్వీ వెంట పడ్డ ఫోటోగ్రాఫర్లు

ఫోటోగ్రాఫర్ల ముందు చెలరేగిపోవడంలో కపూర్ ఫ్యాషనిస్టా జాన్వీ తర్వాతే. తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్ 2025 లో జాన్వీ హవా మామూలుగా లేదు. కళ్లన్నీ జాన్వీపైనే..! మతి చెడే అందచందాలు.. అద్భుతమైన కాస్ట్యూమ్స్ లో జాన్వీ షో స్టాపర్ గా నిలిచింది. ర్యాంప్ పై అదిరిపోయే క్యాట్ వాక్ తో దూసుకొచ్చిన జాన్వీ వెంటపడి మరీ ఫోటోగ్రాఫర్లు పిచ్చెక్కి ఫోటోలు తీసారు. అలా కోటు జారవిడిచి.. క్యాట్ వాక్ చేస్తున్న జాన్వీ రకరకాల భంగిమల్లో ఫోజులివ్వగా వాటిని క్యాప్చర్ చేసేందుకు యంగ్ ఫోటోగ్రాఫర్స్ గుంపుగా మీది మీదికి ఉరికారు. కపూర్ ఫ్యాషనిస్టా జాన్వీ.. రాహుల్ మిశ్రా గౌనులో లక్మే ఫ్యాషన్ వీక్ ర్యాంప్ పై మెరిసింది. బోల్డ్ వాక్‌తో జాన్వీ కపూర్ కవ్విస్తుంటే ఫోటోగ్రాఫర్ల క్లిక్‌లు డ్రమటిక్ గా అనిపించాయి.


స్టైల్ ఐకన్ జాన్వీ కపూర్ ఎక్కడికి వెళ్ళినా అక్కడ మెరుపు ప్రత్యక్షమైనట్టే. తన మెరుపు.. గ్లామర్‌ను తనతో పాటు తీసుకువెళుతుంది... రాహుల్ మిశ్రా రన్‌వే కూడా అందుకు భిన్నంగా లేదు. సాంప్రదాయ భారతీయ వస్త్రధారణకు ఆధునికతను అద్దిన సమకాలీన డిజైన్ ని మిశ్రా బృందం అందించారు. ఈ గౌన్ విచిత్రమైన ప్రకృతి దృశ్యాల మేళవింపుతో ఆకర్షణీయంగా కనిపించింది. జాన్వీ స్ట్రాప్‌లెస్ గౌనులో అందంగా కాన్ఫిడెంట్ గా తనను తాను ఆవిష్కరించుకుంది. తన బాడీ ఫిగర్ ని ఎలివేట్ చేసే గ్రేజింగ్ ప్యాటర్న్- ప్లంగింగ్ నెక్‌లైన్ ఆకట్టుకున్నాయి. ఇటీవల టాలీవుడ్ లో దేవర లాంటి పాన్ ఇండియన్ బ్లాక్ బస్టర్ లో నటించిన జాన్వీ తదుపరి రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు చిత్రంలో నటిస్తోంది.

## పొలిమేర బ్యూటీ కామాక్షి భాస్కర్ల చాలా బిజీ..

పొలిమేర ఫ్రాంచైజీతో నటిగా సూపర్ క్రేజ్ సంపాదించుకుంది హైదరాబాదీ భామ కామాక్షి భాస్కర్ల విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్ యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది.గ్లామరస్ పాత్రలతోపాటు నటనకు ఆస్కారమున్న రోల్స్ చేసేందుకు రెడీ అంటోన్న ఈ భామ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉంది. ఈ బ్యూటీ ఖాతాలో మూడు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి అల్లరి నరేశ్‌తో కలిసి రైల్వే కాలనీ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోంది.కాగా నవీన్ చంద్రతో కూడా సినిమా చేస్తుండగా.. ఇటీవలే సినిమా పూర్తయింది. కాగా ఈ బ్యూటీ మరోసారి ప్రేక్షకులను థ్రిల్ కలిగించే పొలిమేర మూడో పార్ట్‌లో కూడా నటిస్తోంది. ఈ మూవీ త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది.

ఒకేసారి వరుస సినిమాలకు షూటింగ్ చేయడం కష్టమైనప్పటికీ, ఆ పని పట్ల ఉన్న మక్కువే నన్ను ముందుకు నడిపిస్తుంది. ఎందుకంటే సినిమా సెట్స్‌లో సమయం గడపడం ఎవరికి ఇష్టం ఉండదు.. అంటూ చెప్పుకొచ్చింది కామాక్షి భాస్కర్ల. నేను మూడు సినిమాల్లో నటిస్తున్నా.. మూడు కూడా విభిన్న పాత్రలే. చాలెంజింగ్‌గా అనిపించే పాత్రలను ఎంచుకోవడం, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి నటించే పాత్రలనే సెలెక్ట్ చేసుకుంటూ వస్తున్నా. ప్రతీ పాత్ర ఒక కొత్త ప్రయాణం.. అని నేను నమ్ముతానంటూ చెప్పుకొచ్చింది కామాక్షి భాస్కర్ల.





## పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా..

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషినల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది.ఇక ఆ ఫొటోకి ' ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది' అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com